



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 258 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శనివారం 23 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :258 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SAT 23 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur






## అగ్ని-1 క్షిపణి ప్రయోగం సక్సెస్.. రైలు నుంచీ ప్రయోగించే సామర్థ్యం సాధించిన భారత్

- అగ్ని-1 స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం విజయవంతం
- ఒడిశాలోని చాందీపూర్ నుంచి శుక్రవారం ఈ పరీక్ష నిర్వహణ
- రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి అగ్ని-ప్రైమ్ క్షిపణి ప్రయోగం కూడా సక్సెస్
- రైలు ద్వారా క్షిపణిని ప్రయోగించే సామర్థ్యం సాధించిన కొద్ది దేశాల జాబితాలో భారత్
- డీఆర్డీఓ, సైనిక బలగాలను అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

- మిగతా 2లో

# అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్...

# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- రాష్ట్రంలో ఎండల తీవ్రత, వడగాల్పులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- చలివేంద్రాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశం
- తీవ్ర ఉష్ణోగ్రతలున్న ప్రాంతాల్లో స్థానికంగా సెలవులు ప్రకటించాలని సూచన
- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని స్పష్టం
- ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా ఏపీలోని కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో, చేపట్టాల్సిన సన్నద్ధత చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. హీట్‌వేవ్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన చోట్ల టెంట్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వీటి ద్వారా ప్రజలకు చల్లని నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండల తీవ్రత అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు

- మిగతా 2లో



## వచ్చే నెలలో చంద్రబాబు, లోకేష్ సింగపూర్ పర్యటన

- మూడు రోజుల పాటు సింగపూర్ లో చంద్రబాబు, లోకేష్ పర్యటన
- జూన్ 14 నుంచి 16 వరకు పర్యటన
- వరల్డ్ సిటీస్ సమ్మిట్‌కు హాజరు
- ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే పర్యటన లక్ష్యం

- మిగతా 2లో




ఎస్బీఐ ఉద్యోగుల సమ్మె వాయిదా...

## బ్యాంకింగ్ సేవలు యథాతథం!

- మే 25, 26 తేదీల్లో జరగాల్సిన ఎస్బీఐ సమ్మె వాయిదా
- యాజమాన్యంతో చర్చలు సఫలం కావడంతో ఉద్యోగ సంఘాల నిర్ణయం
- అన్ని బ్రాంచీలు యథావిధిగా పనిచేస్తాయని తెలిపిన ఎస్బీఐ
- సిబ్బంది కొరత, ఔట్‌సోర్సింగ్ వంటి సమస్యలపై సమ్మెకు పిలుపు
- సమ్మె వాయిదాతో ఖాతాదారులకు తప్పిన ఇబ్బందులు

- మిగతా 2లో

## బండి భగీరథ్ పోక్సో కేసు.. కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా


- మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసు
- విచారణ కోసం భగీరథ్ ను కస్టడీకి ఇవ్వాలని పోలీసుల పిటిషన్
- విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసిన కోర్టు



పెన్ పవర్ డెస్క్:మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో రిమాం డ్‌లో ఉన్న బండి భగీరథ్ కస్టడీ పిటిష న్‌పై మల్కాజ్ గిరి పోక్సో ప్రత్యేక కోర్టులో విచారణ వాయిదా పడింది.

- మిగతా 2లో

## ఎవరెస్టుపై ఇద్దరు భారతీయుల మృతి



- ఎవరెస్ట్ బేస్ క్యాంపు వైపు తిరిగి వస్తుండగా మృతి
- మృతులను అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరేగా గుర్తింపు
- పయనీర్ అడ్వెంచర్స్‌కు చెందిన పర్వతారోహకులుగా వెల్లడి

## ఏపీలో మండుతున్న ఎండలు, ఉక్కపోతతో హైదరాబాద్ ఉక్కిరిబిక్కిరి

- పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో నిన్న 48 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత
- రోహిణి కార్తె కంటే ముందే మండుతున్న ఎండలు
- తెలంగాణలో అత్యధిక జిల్లాల్లో 44 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# మోడీ హింట్ ఇచ్చేశారా... అవుట్ అయ్యేది ఎవరు ?

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానిగా రెండేళ్ళ పాలన పూర్తి అయింది. మూడవసారి అధికార్మలోకి వచ్చిన తరువాత తొలి రెండేళ్ల పాలన మీద సమగ్రమైన సమీక్ష అయితే తాజాగా జరిగిన మంత్రి వర్గ సమావేశంలో జరిగింది అని అంటున్నారు. ఏకంగా దాదాపుగా అయిదు గంటల పాటు సుదీర్ఘమైన భేటీ జరిగింది అని అంటున్నారు. ఇంతటి కీలకమైన లాంగ్ టెర్మ్ భేటీ అయితే గతంలో ఎపుడూ జరగలేదు, గరిష్టంగా మూడు గంటల పాటు మాత్రమే మంత్రి వర్గ సమావేశాలు గతంలో జరిగాయి. మరి ఇంతటి సుదీర్ఘమైన సమావేశం ద్వారా ఏమి చెప్పారు మంత్రులకు ఏ విధంగా దిశా నిర్దేశం చేశారు అన్నదే ఢిల్లీ సర్కిల్స్ లో ప్రస్తుతం బిగ్ పొలిటికల్ డిబేట్ గా సాగుతోంది.

**పని తీరు మారాలి :**

మంత్రుల పనితీరు మారాలని ప్రధాని కోరారని అంటున్నారు. అంతే కాదు ఫైళ్ళ క్లియరెన్స్ విషయంలో వేగం పెరగాలని ఆయన సూచించారు అని అంటున్నారు. అలాగే మంత్రులు తమ పని తీరులో కొత్త దనం చూపించాలని శాఖా పరంగా సంస్కరణలను కూడా కొత్తవి ఆవిష్కరించాలని ప్రధాని సూచించారు అని అంటున్నారు. అలాగే అలసత్వం వద్దని కూడా పేర్కొన్నట్లుగా తెలుస్తోంది.

**విభేదాలు వద్దు :**

అదే సమయంలో విభేదాలు వద్దని శాఖాపరంగా అంతా నిబద్ధతో పనిచేయాలని 2047 లక్ష్యాన్ని పెట్టుకుని ఉత్సాహంగా ముందుకు సాగాలని మోడీ కోరారు. పెండింగ్ అన్న మాటే వినిపించకూడదని మోడీ మంత్రులకు స్పష్టం చేసినట్లుగా చెప్పారు. ఈ రోజే అధికారంలోకి వచ్చామన్న హుషార్ తో పనిచేయాలని ఆయన కోరారు శాఖాపరంగా ఎప్పటికప్పుడు అవసరమైన మార్పులు తీసుకుని రావాలని కూడా ఆయన కోరారని అంటున్నారు.

**అంచనాలతో రెడీనా :**

ఇదిలా ఉంటే ఈ ఏడాదిలో మోడీ అధ్యక్షతన జరిగిన పూర్తి స్థాయి మంత్రి వర్గ సమావేశం ఇదే అని అంటున్నారు. ఈ సమావేశంలో కేబినెట్ మంత్రులతో పాటు ఇండిపెండెంట్ చార్జితో ఉన్న మంత్రులు సహాయ మంత్రులు మొత్తం 71 మంది దాకా హాజరయ్యారని అంటున్నారు. అందరినీ పిలిచి మరీ మోడీ పనితీరు గురించి వివరించారు అంటే కచ్చితంగా కేంద్ర పెద్దల వద్ద మంత్రుల పనితీరు మీద అంచనాలు ఉన్నాయని అంటున్నారు. ఒక విధంగా హింట్ ఇచ్చారా అన్న చర్చ కూడా సాగుతోంది. పని తీరు మెరుగుపరచుకోఅవలని కోరడం అంటే కొందరికి ఉద్వాసన తప్పదా అన్న చర్చ కూడా సాగుతోంది. దాంతో ఇన్ ఎవరు అన్నది పక్కన పెడితే ఎవరు అవుట్ అన్న దాని మీదనే పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. జూన్ నెలలో మంత్రి వర్గ విస్తరణ ఉందని చెబుతున్నారు. దాంతో మోడీ మార్క్ పునర్ వ్యవస్థీకరణకు ఈ మీటింగ్ కీలకంగా మారిందని ప్రచారం కిఊడా సాగుతోంది.

# అగ్ని-1 క్షిపణి ప్రయోగం సక్సెస్.. రైలు నుంచీ ప్రయోగించే సామర్థ్యం సాధించిన భారత్

భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని అధిగమించింది. స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని-1'ను శుక్రవారం విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వ్యూహాత్మక బలగాల కమాండ్ (ఎస్ఎఫ్సీ) ఆధ్వర్యంలో ఈ ప్రయోగం జరిగింది. ఈ పరీక్షలో క్షిపణికి సంబంధించిన అన్ని కార్యాచరణ, సాంకేతిక పారామితులను విజయవంతంగా ధృవీకరించినట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, భారత్ ఇటీవలే క్షిపణి ప్రయోగాల్లో సరికొత్త సామర్థ్యాన్ని సాధించింది. గతేడాది సెప్టెంబర్ 24న, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో), ఎస్ఎఫ్సీ సంయుక్తంగా 'అగ్ని-ప్రైమ్' క్షిపణిని రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి విజయవంతంగా ప్రయోగించాయి. దేశంలో ఈ తరహా ప్రయోగం జరగడం ఇదే ప్రథమం. ఈ అగ్ని-ప్రైమ్ క్షిపణి 2,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు.రైల్ నెట్‌వర్క్‌పై దేశంలో ఎక్కడికైనా వేగంగా తరలించి, శత్రువుల కంటపడకుండా చాలా తక్కువ సమయంలో ప్రయోగించే సౌలభ్యం ఈ రైల్ మొబైల్ లాంచర్ ప్రత్యేకత. ఈ విజయవంతమైన ప్రయోగంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్డీఓ, ఎస్ఎఫ్సీ, సాయుధ బలగాలను ఆయన అభినందించారు. రైల్ నెట్‌వర్క్ నుంచి క్షిపణిని ప్రయోగించే వ్యవస్థను అభివృద్ధి చేసిన కొద్ది దేశాల సరసన భారత్ నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రోడ్ మొబైల్ అగ్ని-పి క్షిపణి సైన్యంలో సేవలందిస్తుండగా, ఈ కొత్త సామర్థ్యం దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయనుంది.

# ఆది అండదండలతో పెరిగిన బాదంపప్పు నెట్వర్క్..?

"తాడేపల్లిగూడెంలో 'ఎల్లో యూట్యూబర్స్ మాఫియా' బీభత్సం..? జర్నలిజం ముసుగులో బ్లాక్‌మెయిలింగ్‌లు, సెటిల్మెంట్లు, గంజాయి మామూళ్లపై సంచలన ఆరోపణలు..!" "ఆది అండతో పెరిగిన 'బాదంపప్పు' నెట్వర్క్..? పోలీస్ స్టేషన్ నుంచే నడుస్తున్న మాఫియా దందాలపై బాధితుల గగ్గోలు..!"

ఎడిటర్, భీమవరం/తాడేపల్లిగూడెం, పెన్ పవర్ మే22:

- ప్రైవేట్ ఆసుపత్రులనే సెటిల్మెంట్ కేంద్రాలుగా మార్చేశారా..?
- వ్యాపారులు, హోటల్ యాజమాన్యాలే టార్గెట్‌గా ఎల్లో యూట్యూబర్స్ ముఠా..?
- హనీట్రాప్‌లతో లక్షల వసూళ్లు చేస్తున్నది ఎవరు..?
- గంజాయి ముఠాలకు 'బాదంపప్పు' రక్షణ కవచమా..?
- పోలీస్ స్టేషన్ పేరుతో బాధితులపై ఒత్తిడి తెస్తున్నారా..?
- పెన్ పవర్ చేతికి చేరిన ఆడియోలు, వీడియోలు ఏం చెబుతున్నాయి..?
- ఎపిసోడ్-10లో బయటపడనున్న మరో రెండు "ఐడి పార్టీ" తిమింగలాలు ఎవరు..?




పశ్చిమ గోదావరి జిల్లాలో కీలక వాణిజ్య కేంద్రంగా గుర్తింపు పొందిన తాడేపల్లిగూడెం పట్టణంలో ఇటీవల కొంతకాలంగా "ఎల్లో యూట్యూబ్ జర్నలిజం" పేరుతో సాగుతున్న కార్యకలాపాలపై తీవ్ర చర్చ నెలకొంది. కొందరు వ్యక్తులు సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లను అడ్డంగా ఉపయోగించుకుని వ్యాపారులు, ఆస్పత్రుల యాజమాన్యాలు, సాధారణ ప్రజలను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, సెటిల్మెంట్లు, బ్లాక్‌మెయిలింగ్‌లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రమాదాలు, ఆత్మహత్యాయత్నాలు, వివాదాస్పద ఘటనలు జరిగిన సమయంలో ఆస్పత్రుల వద్దకు చేరుకుని బాధిత కుటుంబాలపై ఒత్తిడి తెచ్చి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు బాధితుల నుంచి వ్యక్తమవుతున్నాయి. "మీడియాలో ప్రచారం చేస్తాం", "కేసును పెద్దది చేస్తాం" అంటూ భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి.

**"బాదంపప్పు" పేరుతో నడుస్తున్న ముఠా..?**

ఈ వ్యవహారాల వెనుక స్థానికంగా "బాదంపప్పు"గా పిలవబడుతున్న ఓ పోలీసు అధికారి ఉన్నాడనే ప్రచారం పట్టణంలో జోరుగా సాగుతోంది. కొందరు బహిరంగంగానే బెదిరింపులకు దిగుతున్న యువకులను కూడగట్టి యూట్యూబ్ ఛానళ్ల పేరిట ఒక వ్యవస్థీకృత వలయం నిర్మించి, వ్యాపారులు, హోటల్ యాజమాన్యాలు, విద్య సంస్థలను, ఇతర వ్యాపార సంస్థలను లక్ష్యంగా చేసుకుని వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**హనీట్రాప్ ఆరోపణలు..?**

కొంతమంది వ్యాపారులు, హోటల్ యాజమాన్యాలను లక్ష్యంగా చేసుకుని యువతులను ఎరగా.. ఉపయోగించి వీడియోలు, ఫోటోలు సేకరించి అనంతరం బాదం పప్పు అండ తో బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారనే సంచలన ఆరోపణలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. పరువు భయంతో చాలామంది బాధితులు బయటకు రావడం లేదని విశ్వాసనీయ సమాచారం.

**గంజాయి విక్రయాలకు రక్షణ కవచమా..?**

పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు బహిరంగంగా జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారాలకు కొందరు ఎల్లో యూట్యూబ్ ముఠాలకు చెందిన వ్యక్తులు అండగా నిలుస్తూ... వారి ఆధ్వర్యంలో నెలవారీ మామూళ్లు వసూళ్లు చేసి బాదంపప్పుకు కొంత మొత్తం ముట్ట చెబుతారని..! ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**'పెన్ పవర్'కు పదుల సంఖ్యలో చేరుతున్న ఫిర్యాదులు**

ఈ వ్యవహారాలపై ఇప్పటికే పలువురు బాధితులు ఫోన్ ద్వారా, మరికొందరు ఆధారాలతో కలిపి తమ ఫిర్యాదులను 'పెన్ పవర్' దినపత్రిక కార్యాలయంకు కొరియర్ ద్వారా పంపించారు. ఆ ఫిర్యాదుల్లో ఎవరెవరు ఏం మాట్లాడారు.. వారి ఆడియోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, ఇతర ఆధారాలతో త్వరలోనే పోలీసు ఉన్నతాధికారులను కలిసి పెన్ పవర్ న్యాయ పోరాటం కు బాధితులతో కలిసి సిద్ధమవుతోంది... అలాగే లోకయుక్త లో కూడా ఈ కేసు వేయడానికి అన్ని విధాలుగా లీగల్ పాయింట్స్ ను లేదులే అడ్వైజర్స్ ద్వారా తయారుచేస్తుంది.. తప్పు చేసిన వాడు ఎవడైనా... చివరికి అది పోలీస్ అధికారైనా...? చట్టం ముందు దోషిగా నిలబెడుతుంది " పెన్ పవర్" ప్రశ్నించడం మన హక్కు..

**బాదంపప్పు బలితెగింపు:**

రక్షక బట నిలయాన్ని ఒక మాఫియా డెన్ గా మార్చిన ఉద్దండుడిగా ఆ స్టేషన్ చరిత్రలో లిఖించవచ్చని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు..!

ఒక పోలీస్ స్టేషనే తన అక్రమ సంపాదనకి అడ్డాగా మార్చి బాధితులకే.. చుక్కలు చూపించి, తప్పు చేసిన వాళ్ళు బయట తిరిగేలా వారికే భరోసా ఇస్తూ.. తమకు అన్యాయం చేస్తున్నారని..? బాధితులు వాపోతున్నారు..!

ఇటువంటి పోలీసుల చర్యలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా..?

ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలు వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. యూ ట్యూబ్ జర్నలిజం పేరుతో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందా..? బాధితులకు న్యాయం జరుగుతుందా..? అనే ప్రశ్నలు ఇప్పుడు తాడేపల్లిగూడెం ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.

**ఎపిసోడ్ - 10లో**

**ఆ స్టేషన్ లో అన్నిటికీ మూలం "ఆది" ఏనా**

**ఆది- అంతం అంతా తానై నడిపిస్తున్నరా..?**

**ఆది అంతరంగికులు ఎవరు..?**

**"బాదంపప్పు" మీ బాస్ ఏమంటున్నారు..?**

**టౌన్ పోలీస్ స్టేషన్ లో మరో రెండు ఐడి పార్టీ తిమింగలాలు రేపటి ఎపిసోడ్ - 10 లో...**

# వచ్చే నెలలో చంద్రబాబు, లోకేష్ సింగపూర్ పర్యటన

పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్న నేతలు

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వచ్చే నెలలో సింగపూర్‌లో పర్యటించనున్నారు. సింగపూర్ ప్రభుత్వం ఆహ్వానం మేరకు జూన్ 14 నుంచి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ పర్యటన జరగనుంది.సింగపూర్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో చంద్రబాబు, లోకేష్ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడంపై దృష్టి సారించనున్నారు. ఇందులో భాగంగా పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపార దిగ్గజాలతో వారు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వారికి వివరించనున్నారు.

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి, మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కొందరు సీనియర్ అధికారులు కూడా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలక పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# ఏపీలో మండుతున్న ఎండలు, ఉక్కపోతతో హైదరాబాద్ ఉక్కిరిబిక్కిరి

తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ వేడిమికి అనేక ప్రాంతాలు అగ్నిగుండంలా మారాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో వడదెబ్బ కారణంగా నిన్న 22 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిన్న పల్నాడు జిల్లాలో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలు దాటినట్లు వాతావరణ శాఖ తెలిపింది. పిడుగురాళ్ల వంటి చోట ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదయింది. బాపట్ల జిల్లా వేటపాలెం, ప్రకాశం జిల్లా అద్దంకి తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీలు నమోదయ్యాయి. ఏపీలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా, 150 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

తెలంగాణలో రోహిణికార్తె కంటే ముందే ఎండలు మండిపోతున్నాయి. ఈరోజు ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్, ఆదిలాబాద్, హన్మకొండ, రామగుండం,

భద్రాచలం తదితర ప్రాంతాల్లో 44 డిగ్రీలస ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. హైదరాబాద్ నగర ప్రజలు వడగాలులు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. హైదరాబాద్ నగరంలో 42 నుంచి 43 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రత నమోదైంది.

# ఎస్బీఐ ఉద్యోగుల సమ్మె వాయిదా... బ్యాంకింగ్ సేవలు యథాతథం!

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) ఉద్యోగులు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె వాయిదా పడింది. మే 25, 26 తేదీల్లో జరగాల్సిన ఈ సమ్మెను వాయిదా వేస్తున్నట్లు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రకటించింది. బ్యాంకు యాజమాన్యంతో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో దేశవ్యాప్తంగా ఎస్బీఐ బ్యాంకింగ్ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టమైంది.

ఈ నేపథ్యంలో, తమ కస్టమర్ల కోసం ఎస్బీఐ ఒక ప్రకటన విడుదల చేసింది. "ప్రతిపాదిత సమ్మె వాయిదా పడినందున, మే 25, 26 తేదీల్లో మా అన్ని బ్రాంచీలు యథావిధిగా పనిచేస్తాయి. అన్ని రకాల సాధారణ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయి" అని బ్యాంకు తన ప్రకటనలో పేర్కొంది.సిబ్బంది కొరత, శాశ్వత ఉద్యోగాలను ఔట్‌సోర్సింగ్ చేయడం,

పెన్షన్ సంబంధిత సమస్యలు, వేతనాల్లో వ్యత్యాసాలు వంటి పలు కీలక అంశాలపై ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. తమ 16 డిమాండ్ల చార్టర్‌ను పరిష్కరించాలని కోరాయి. మెసెంజర్లు, ఆర్మ్‌డ్ గార్డుల నియామకం, ఖాళీ పోస్టుల భర్తీ, నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్)లో మార్పులు వంటివి వీటిలో ప్రధానమైనవి.

సమ్మెకు ముందు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఫెడరేషన్ భావించినప్పటికీ, యాజమాన్యంతో చర్చలు ఫలించడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఎస్బీఐ ఖాతాదారులు ఊరట చెందారు.

# అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్... సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎండల తీవ్రత, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని నిర్దేశించారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య, పురపాలక, పంచాయితీరాజ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బండి భగీరథ్ పోక్సో కేసు.. కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా

- మొదటి పేజి తరువాయి

కేసు దర్యాప్తులో మరిన్ని వివరాలు సేకరించేందుకు భగీరథ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించడంతో పాటు, ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించినట్లు భగీరథ్‌పై ఫిర్యాదు అందింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈనెల 26న కోర్టు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తుందా లేదా అనేది తేలనుంది.

# ఎవరెస్టుపై ఇద్దరు భారతీయుల మృతి

ఎవరెస్ట్ శిఖరంపై విషాదం చోటు చేసుకుంది. శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన తర్వాత, ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వైపు తిరిగి వస్తుండగా ఇద్దరు భారతీయ పర్వతారోహకులు మరణించారు. పర్యాటకశాఖ ఏర్పాటు చేసిన ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఫీల్డ్ ఆఫీస్ కోఆర్డినేటర్ ఖిమ్‌లాల్ గౌతమ్ మాట్లాడుతూ, ఎవరెస్ట్ అధిరోహణకు అనుమతులు ఉన్న 'పయనీర్ అడ్వెంచర్స్'కు చెందిన ఇద్దరు పర్వతారోహకులు బేస్‌కు తిరిగి వస్తుండగా కుప్పకూలిపోయారని చెప్పారు.మృతులను అరుణ్ కుమార్ తివారీ, సందీప్ ఆరేగా గుర్తించినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. వారు కిందకు దిగుతున్న సమయంలో తీవ్రంగా అలసిపోయారని, రక్షించేందుకు గైడ్స్ తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని తెలిపారు.పర్వతం దిగుతున్న సమయంలో సందీప్ ఆరే అనే వ్యక్తి మృతి చెందారు. గురువారం సాయంత్రం మరో బృందం పర్వత శిఖరాన్ని చేరుకుని తిరిగి వస్తుండగా అరుణ్ కుమార్ తివారీ అనే వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

## జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లానింగ్ అంశాలపై ఎంపీ మాగుంట సమీక్ష

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు మే 22**

డిల్లీ లో గృహ-పట్టణ పథకాల ప్రణాళికలను రూపకల్పనపై చర్చలు జరిపిన కమిటీ చైర్మన్ మాగుంట ఆధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్.. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి డిల్లీ పట్టణంలోని పార్లమెంటు భవనంలో కమిటీ హాలులో కమిటీ సభ్యులతో కలసి శుక్రవారం సమావేశం అయ్యారు. గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాలకు సంబంధించిన పలు కేంద్ర పథకాల అమలుపై గృహ -- పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లానింగ్ అనగా భౌగోళిక సమాచార వ్యవస్థలను ఏకీకృతం చయడం కోసం చైతన్యవంతమైన డాటా ఆధారిత పట్టణాభివృద్ధి, ప్రణాళికలను




రోపొందిచడం, పట్టణ, దేశ ప్రణాళిక సంస్థ పాత్ర, పనితీరు అంశాలపై చర్చలు జరిపారు.

# నూతన రేషన్ కార్డులు జారీ ఎప్పుడు బాబు...?

- రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు
- రేషన్ కార్డులపై రెక్కలేని హామీలు...
- రెండేళ్లు గడిచినా కొత్త కార్డులు ఎక్కడ?
- వేలాది అర్హుల ఎదురు చూపులు
- ఎన్నికల హామీలు గాలిలో కలిశాయా
- ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి
- రేషన్ కార్డు లేక సంక్షేమ పథకాల లబ్ధికి అర్హులు దూరం
- పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెరుగుతున్న భారాలు
- రేషన్ కార్డుల జాప్యం రాజకీయంగా ప్రభుత్వానికి మైనస్ అవుతుందా?
- అర్హుల జాబితా సిద్ధమేనా... లేక ఇంకా పరిశీలనలోనేనా?
- రెండేళ్ల నిరీక్షణకు ప్రభుత్వం ఎప్పుడు ముగింపు?

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మే 22:**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్నా, ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇప్పటికీ పూర్తి స్థాయిలో ప్రారంభం కాకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఎన్నికల సమయంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తామని, అర్హత ఉన్న ఒక్క కుటుంబం కూడా నష్టపోకుండా చూస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడంతో వేలాది కుటుంబాలు నిరాశలో ఉన్నాయి.




**కొత్త కుటుంబాలు ఎదురు చూపుల్లోనే....**

వివాహాలు అయ్యి కొత్తగా కుటుంబాలు ఏర్పరుచుకున్న వారు, విడిపోయి వేరుగా జీవిస్తున్న కుటుంబాలు, అర్హత ఉన్నా ఇప్పటికీ రేషన్ కార్డు పొందని పేదలు---ఇలా వేలాది మంది కొత్త రేషన్ కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులను అడిగితే "త్వరలో వస్తాయి... ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాలి" అనే సమాధానం తప్ప స్పష్టత కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

**తేదీ లేదు... ప్రకటన లేదు... స్పష్టత అసలే లేదు...**

కొత్త రేషన్ కార్డులపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన షెడ్యూల్ లేకపోవడం ప్రజల్లో మరింత అయోమయానికి దారితీస్తోంది. ఎప్పుడు దరఖాస్తులు తీసుకుంటారు? ఎప్పుడు పరిశీలన చేస్తారు? ఎప్పుడు కార్డులు ఇస్తారు? ఈ మూడు ప్రశ్నలకు అధికారుల వద్ద కూడా సరైన సమాధానం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**రేషన్ కార్డు లేక ప్రభుత్వ పథకాలు దూరం...**

రేషన్ కార్డు కేవలం బియ్యం కోసమే కాదు... అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతకు ఇది ప్రాథమిక పత్రం. కొత్త కార్డు లేకపోవడంతో ఉచిత ధాన్యం పొందలేకపోతున్నారు. ఆరోగ్య పథకాల లబ్ధి అందడం లేదు. ఇతర సంక్షేమ పథకాలకూ అర్హత నిరూపణ కష్టమవుతోంది. దీంతో నిజమైన అర్హులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు త్వరితగతిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించారు.కానీ రెండేళ్లు గడిచినా నూతన రేషన్ కార్డుల విషయంలో కదలిక కనిపించకపోవడంతో "హామీలు ఇచ్చిన ప్రభుత్వం అమలులో ఎందుకు వెనుకబడుతోంది?" అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రాజకీయంగా కూడా ప్రభావం చూపే అంశంరేషన్ కార్డు సమస్య చిన్న విషయం కాదు. ఇది నేరుగా పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాలతో ముడిపడి ఉంది. ఈ సమస్యను ప్రభుత్వం త్వరగా పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో రాజకీయ ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డుల జారీపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించి, అర్హులందరికీ పారదర్శకంగా కార్డులు అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రెండేళ్లు దాటినా కొత్త రేషన్ కార్డుల జారీపై స్పష్టత లేకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని పెంచుతోంది. "ఎప్పుడు ఇస్తారు?" అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రభుత్వంపైనే ఉంది. ప్రజల ఆశలను నెరవేర్చేలా త్వరితగతిన నిర్ణయం తీసుకుంటేనే ఈ విమర్శలకు చెక్ పడుతుంది.

# టిడిపి నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే





**కందుకూరు పెన్ పవర్, మే 22**

లింగసముద్రం గ్రామ టిడిపి అధ్యక్షులు గాలంకి ప్రసాద్, అనారోగ్యం కారణంగా నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. అలాగే లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి గ్రామ టిడిపి నాయకులు ఎందేటి వెంకటేశ్వర్లు, ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వారిద్దరి దగ్గరకు వెళ్లి, పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాలంకి ప్రసాద్ ఆరోగ్యం గురించి డాక్టర్లతో మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు సోంపల్లి మనోహర్, పారా బుచ్చయ్య, అడపా రంగయ్య, రాజవరపు మాలకొండయ్య, ఎందేటి ప్రసాద్ తదితరులు ఉన్నారు.


## వైభవంగా శ్రీ అంకమ్మ తల్లి అభిషేకం,పల్లకి సేవ



**కందుకూరు పెన్ పవర్, మే 22**

కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రతి శుక్రవారం జరిగే అభిషేకం కార్యక్రమం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించారు.విశ్రాంత ఎంపీడీవో మద్దెల వెంకటేశ్వర్లు ధర్మపత్ని సునీత వారి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం ఆలయంలో భక్తులు లలితా సహస్రనామ పారాయణం ఆలపించారు. అనంతరం పల్లకి సేవ ఎంతో వైభవంగా జరిగింది. పల్లకి సేవ ముందు పడమటిపాలెం కోలాటం వారు, శ్రీ సరస్వతీ నిలయం నటరాజనాట్యమండలి చిన్నారులు వేసిన కోలాటం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు భక్తులు పాల్గొన్నారు.

## మైనింగ్ కార్యకలాపాలపై డ్రోన్ సర్వే - కలెక్టర్ పి.రాజాబాబు






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు మే 22**

జిల్లాలో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై డ్రోన్ ద్వారా సర్వే చేయించబోతున్నామని కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. అధికారిక కార్యకలాపాలు, నేర, రోడ్డు ప్రమాదాల నివారణ, విస్తృత ప్రజాప్రయోజనాల కోసం డ్రోన్ల వినియోగం, సీసీ కెమెరాల ఏర్పాటు, సమగ్ర వివరాలతో ' డేటా లేక్ ' నిర్వహణపై అమరావతి సచివాలయం నుంచి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ సెక్రటరీ కాటంనేని భాస్కర్ శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ ఇందులో పాల్గొన్నారు. డ్రోన్లకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి ప్రజలకు అందించే వివిధ సేవలలో వీటి వినియోగాన్ని పెంచడంపై దృష్టి సారించాలని భాస్కర్ చెప్పారు. జిల్లాలోని అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తే ఎంప్యానల్ అయిన ఏజెన్సీల నుంచి సర్వీసు లభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన గ్రానైట్ గనులు ఉన్నాయని, అక్కడి పరిస్థితిని త్వరలో డ్రోన్ల ద్వారా సర్వే చేయిస్తామని చెప్పారు. నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ఉపయోగపడేలా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను పెట్టబోతున్నట్లు భాస్కర్ చెప్పారు. సచివాలయంలోని రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ ( ఆర్.టి.జి.ఎస్ ) కేంద్రంతో వీటిని అనుసంధానం చేస్తామన్నారు. ఈ దృష్ట్యా వీటిని పెట్టేందుకు ప్రాధాన్యత స్థలాలను జిల్లాలలో కలెక్టర్, ఎస్పీలు సమిష్టిగా గుర్తించాలని ఆయన అన్నారు. అదేవిధంగా పలు రంగాలలో సంబంధిత శాఖల మధ్య సమాచారంలో వ్యత్యాసం లేకుండా రాష్ట్రస్థాయిలో ' డేటా లేక్ ' ఏర్పాటు చేస్తున్నామని, వీటి ఆధారంగా జిల్లాల అభివృద్ధికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని భాస్కర్ చెప్పారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### సోలార్ స్ట్రీట్ లైట్స్ ప్రారంభోత్సవం -ఎమ్మెల్యే ముత్తుముల ఆశోక్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ మే 22**

గిద్దలూరు నియోజకవర్గం రాచర్ల మండలం జె. పుల్లల చెరువు గ్రామంలో కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ సహకారంతో సి.యస్.ఆర్ నిధులతో సోలార్ పవర్ స్ట్రీట్ లైట్స్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గత వైకాపా ప్రభుత్వం అబివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్వాకంతో అప్పుల పాలయ్యామని , కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ఆర్థిక ఇబ్బందులు అధిగమిస్తూ సంక్షేమం , అభివృద్ధి సమాంగా జరుగుతున్నాయన్నారు. సామాజిక పెంక్షన్లు రూ 4వేలకు పెంచి ఇస్తున్నామన్నారు. తల్లికి వందనం , 3 గ్యాస్ సిలెండర్ పథకం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించామన్నారు. ప్రతి పేదవారికి ఆరోగ్య భద్రత కలిపిస్తున్నామన్నారు. ఇది ఇలాఉండగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదని , నేడు రాష్ట్రానికి పెట్టుబడుల వరదగా వస్తున్నాయని ఫలితంగా యువతకు ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని, అమరావతి , పోలవరం పనులు పరుగులు పెడుతుండగా రాయలసీమ,ఉత్తరాంధ్ర ప్రాంతాలు ఎంతో అభివృద్ధి లో దూసుకుపోతున్నాయన్నారు. అన్ని ప్రాంతాల సమ అభివృదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అశోక్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమం లో టిడిపి నాయకులు , ప్రజలు పాల్గొన్నారు. సోలార్ వీధిలైట్ల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

## మహానాడుపై సమీక్షా

### ఎమ్మెల్యే ముత్తుముల ఆశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మే 22**

ఈనెల 27, 28, 29 తేదీలలో నియోజకవర్గంలోని క్లస్టర్ లలో నిర్వహించనున్న "వర్చువల్ మహానాడు" ఏర్పాట్ల పై తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులతో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో . దీనిపై సమీక్షించారు నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులుతో, క్లస్టర్ ఇంచార్జ లతో ఎమ్మెల్యే ముత్తుముల ఆశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ పండగ అయిన మహానాడు వేడుకలు మన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరం పెద్ద ఎత్తున జరుపుకోవాలని, ఈ మహోత్సవంలో నియోజకవర్గ టీడీపీ పార్టీ అభిమానులను, కార్యకర్తలను, కుటుంబ సాధికార సభ్యులను కలుపుకొని జయప్రదం చేయాలి అని తెలిపారు.



# సి సి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

## మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం, మా భాద్యతకూడా –ముత్తుముల ఆశోక్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ మే 22**

గిద్దలూరు పట్టణంలో 11వ వార్డ్, గాంధీ బొమ్మ సెంటర్, బ్రిటన్ రోడ్ లో ఆర్ అండ్ బి సి సి రోడ్డు నిర్మాణానికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం నాడు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆప్రాంతానికి విచ్చేసిన అశోక్ రెడ్డికి పట్టణ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు అభిమానులు, మహిళ లు ఘన స్వాగతం పలికి సత్కరించారు . బ్రిటన్ రోడ్డులో రోడ్డు ప్యాచ్ వర్క్ లో భాగంగా రు 7లక్షలు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి భూమిపూజా చేశారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ చాలాకాలం నుండి రోడ్డు గుంతలమాయమై అనేక ఇబ్బందులు పడ్డామని , గత పాలకుల ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోలేదని అనేకమంది, కింద పడి గాయాలైయ్యాయ్యారని, ద్విచక్ర వాహనాల ప్రమాదాలు కూడా జరిగాయి అని ఈ సమస్యను మేమందరం ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఎమ్మెల్యే చొరవ తీసుకుని, సిమెంట్ రోడ్డు వేయడానికి భూమి పూజ చేయడం సంతోషంగా ఉంది అని, వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని, మహిళలందరు ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి కు ధన్యవాదములు తెలిపారు. అనంతరం మహిళలతో ఎమ్మెల్యే ఆశోక్ రెడ్డి మాట్లాడుతూ మీరు నాకు ధన్యవాదాలు కాదు ఆశీస్సులు ఇవ్వాలి అని తెలిపారు, మీకు ఇబ్బందిగా ఉంటే వాటిని పరిష్కారించడం మీ ఎమ్మెల్యే గా నాబాధ్యతన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రోడ్లు భవనాల శాఖ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, రెవిన్యూ అధికారులు, పట్టణ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, కోఅప్షన్ మెంబర్లు, వార్డ్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కొబ్బరి చెట్టు పై పిడుగు



**గిద్దలూరు పెన్ పవర్ మే 22**

గిద్దలూరు మండలం క్రిష్టం శెట్టిపల్లి గ్రామ సమీపంలోని కర్రెద్దుల.వెంకట సుబ్బారెడ్డి పొలంలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. దీంతో కొబ్బరి చెట్టు రెండు భాగాలుగా విడిపోయింది. శుక్రవారం తెల్లవారుజామున బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తూ పిడుగులు పడ్డాయి. ఆ సమయంలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడటంతో కొబ్బరి చెట్టు కొమ్మలన్నీ నేలకొరిగాయి. అంతేకాకుండా చెట్టు మధ్యభాగానికి చీలిపోయింది. పిడుగుపడ్డ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడం వల్ల ఎటువంటి అపాయం జరగలేదని స్థానిక ప్రజలు తెలిపారు.

# వెంకటస్వామి భౌతిక కాయానికికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్ ,మే 22**

లింగసముద్రం మండలం విశ్వనాథపురం గ్రామ టిడిపి నాయకుడు ఉన్నం వీరాస్వామి సోదరుడు వెంకటస్వామి శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు.కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు విశ్వనాథపురం గ్రామంలో వెంకటస్వామి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాయకులు బొల్లినేని నాగేశ్వరరావు, ఉన్నం రమేష్, వంకాయలపాటి మాల్యాద్రి, ముప్పరాజు లక్ష్మీనరసింహం, సోంపల్లి మనోహర్, ఎందేటి ప్రసాద్, అల్లం వెంకటేశ్వర్లు, ఉన్నం కొండలరావు, ముచ్చు శ్రీను, షేక్ రఫీ, వడ్డేళ్ల రవిచంద్ర, మద్దెల రామారావు, రాజవరపు మాలకొండయ్య, గొర్రెపాటి చెంచురామయ్య, కూరపాటి శ్రీనివాసులు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, ఇంకా పలువురు నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# పెనుగాలులకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

**విద్యుత్ శాఖకు 20 వేల రూపాయల మేర నష్టం.**




**కొమరోలు పెన్ పవర్ మే 22**

కొమరోలు మండలంలో గురువారం రాత్రి వీచిన పెనుగాలులకు నాలుగు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. గురువారం రాత్రి ఆకస్మికంగా పెను గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన ఒక మోస్తరు అకాల వర్షం కురిసింది. తీవ్రమైన పెనుగాలుల దాటికి చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. షెడ్లకు వేసిన రేకులు ఎగిరిపోయాయి. దీనితో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తీవ్రమైన ఉరుములు మెరుపులతో ఆకాశం ఉధృతంగా మారడంతో ప్రజలు మరింత భయాందోళ నకు గురయ్యారు.కాగా పెనుగాలుల దాటికి కొమరోలు లోని బ్రాహ్మణ వీధిలో గల విద్యుత్ స్తంభం పై టాప్ విరిగిపడింది. తాతిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో ఒక విద్యుత్ స్తంభం నేలకు ఒరిగింది. రెడ్డిచెర్ల సబ్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డి పల్లె ఫీడర్లో మిట్టమీదిపల్లె– గోనెపల్లి మధ్య గల పొలాల్లో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయని ఏఈ శ్రీనివాసులు తెలిపారు. దీనితో విద్యుత్ శాఖకు 20,000 రూపాయల మేర నష్టం వాటిల్లినట్లుగా ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చర్యలు చేపట్టి నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

# రెడ్డిగారిపల్లిలో వైభవంగా శ్రీ కోదండ రామస్వామి కళ్యాణోత్సవం



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 22**

మండలంలోని రెడ్డిగారిపల్లి శ్రీ కోదండ రామస్వామి, అభయ ఆంజనేయ స్వామి వార్షికోత్సవ తిరునాళ్ల వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి వారి శాంతి కళ్యాణం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు అర్చకులు చిమటా కార్తీక్, అనుముల వెంకట భరద్వాజ్ రుత్వీకరణలో వైభవంగా నిర్వహించి అభయ ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం, ఆకు పూజ, ప్రత్యేక అర్చనలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కోదండ రామస్వామి ఆలయం వద్ద గణపతి హోమం, పుణ్యాహవచనం పూర్ణహుతి నిర్వహించారు అనంతరం సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో సీతారాముల ఉత్సవమూర్తులకు వేదమంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా శాంతి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ వేడుకలను తిలకించేందుకు గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.కళ్యాణ కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రాత్రి కి సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తి భావంతో నిర్వహించి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ సీతారామలక్ష్మణులు, ఆంజనేయస్వామి ఉత్సవమూర్తుల గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబాల చిన్న వెంకటరెడ్డి, అంబాల చంద్రశేఖర్ రెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసులు, అర్చకులు సాయి కృష్ణ, కొమాండూరి హరీష్, దేవస్థాన కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# పెనుగాలులకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

**విద్యుత్ శాఖకు 20 వేల రూపాయల మేర నష్టం**





**కొమరోలు పెన్ పవర్ మే 22**

కొమరోలు మండలంలో గురువారం రాత్రి వీచిన పెనుగాలులకు నాలుగు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. గురువారం రాత్రి ఆకస్మికంగా పెను గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన ఒక మోస్తరు అకాల వర్షం కురిసింది. తీవ్రమైన పెనుగాలుల దాటికి చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. షెడ్లకు వేసిన రేకులు ఎగిరిపోయాయి. దీనితో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తీవ్రమైన ఉరుములు మెరుపులతో ఆకాశం ఉధృతంగా మారడంతో ప్రజలు మరింత భయాందోళ నకు గురయ్యారు.కాగా పెనుగాలుల దాటికి కొమరోలు లోని బ్రాహ్మణ వీధిలో గల విద్యుత్ స్తంభం పై టాప్ విరిగిపడింది. తాతిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో ఒక విద్యుత్ స్తంభం నేలకు ఒరిగింది. రెడ్డిచెర్ల సబ్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డి పల్లె ఫీడర్లో మిట్టమీదిపల్లె– గోనెపల్లి మధ్య గల పొలాల్లో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయని ఏఈ శ్రీనివాసులు తెలిపారు. దీనితో విద్యుత్ శాఖకు 20,000 రూపాయల మేర నష్టం వాటిల్లినట్లుగా ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చర్యలు చేపట్టి నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

# శస్త్ర చికిత్సకు ఎల్ఓసిని అందజేసిన ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ మే 22**

రాచర్ల మండలం రాచర్ల గ్రామం కు చెందిన తలపాటి లింగయ్య కు ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వం ద్వారా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రూ 1,04,000 /–ఎల్ ఓ సి ఇప్పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆ ఎల్ ఓ సి ని బాధితునికి శు క్రవారం అందజేశారు. కుటుంబ సభ్యులు తలపాటి రాజు, మాదరి మనోహర్ లు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రాచర్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ జన్మనిస్తే...

## హెల్మెంట్ పున జన్మనిస్తుంది

## పామూరు సబ్ ఇన్స్పెక్టర్ కే. అనూక్



**పామూరు, పెన్ పవర్, మే22**

అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మ ఇస్తుందని హెల్మెట్ లేని ప్రయాణం యమలోకానికి సోపానమని రహదారి భద్రత మన జీవితాలకు రక్షణ అని పామూరు సబ్ ఇన్స్పెక్టర్ కే. అనూక్ అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఎస్ఐ కే. అనూక్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్ ప్రాముఖ్యత గురించి ప్రజలను అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహన దారులు వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం వలన ఘోరమైన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయి. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు. మోటారు వాహనాల చట్టం ప్రకారం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ. కే. అనూక్ హెచ్చరించారు.

# సన్నపురెడ్డి దయాకర్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 22**

భారతీయ జనతా పార్టీ కార్యకర్తల పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం నకు రెండవ రోజు శుక్రవారం ఒంగోలు లోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర బిజెపి మాజీ ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు మాదినేని లక్ష్మణ్ కలిశారు ఈ సందర్భంగా నరాల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ జనసంఘ్ నుంచి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం వరకు పార్టీ ప్రయాణం, పార్టీ సంస్థాగత నిర్మాణం, సిద్ధాంతాలపై శిక్షణ తరగతులలో అవగాహన కల్పించినట్లు తెలిపారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి






**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 22**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి అన్నారు మండల కేంద్రంలోని సి ఎస్ పురం, కోవిలంపాడు గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత, కూలీల హాజరు, మస్టర్లు, ఈ-కేవైసీ నమోదు, వైరిస్ ఫోటోల వివరాలను పరిశీలించిన అనంతరం అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పనులు అందేలా కూలీల సంఖ్యలను పెంచాలని ఉపాధి సిబ్బందికి సూచించారు పనిచేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉదయం 6 గంటలలోపే పని ప్రదేశాలకు చేరుకుని ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు పూర్తి చేసి ఉష్ణోగ్రతలు పెరగకముందే ఇళ్లకు వెళ్లాలని తెలిపారు. పని ప్రదేశాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలధార-జలహారతి కార్యక్రమం ద్వారా చెరువులు, కుంటలు, కాలువల అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల వర్షపు నీటిని ఒడిసిపట్టే అవకాశం పెరుగుతుందని దీంతో భూగర్భ జలాల మట్టాలు పెరిగి భవిష్యత్తులో సాగునీరు, తాగునీటి సమస్యలు తగ్గుముఖం పడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు ఉపాధి హామీ పనులు ఎంతో కీలకమని ప్రభుత్వ నిర్దేశించిన విధంగా పనులు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో సుబ్బారావు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# వర్చువల్ మహానాడును విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 22**

ఈ నెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. వర్చువల్ మహానాడు ఏర్పాట్లపై శుక్రవారం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ టిడిపి కార్యాలయం నందు నిర్వహించిన సమీక్ష సమావేశం నకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, క్లస్టర్ ఇన్చార్జులు షేక్ రజ్జబ్ భాషా, కోనంగి వెంకటకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్చువల్ మహానాడు కార్యక్రమానికి మండల స్థాయిలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు,నాయకులు-కార్యకర్తల సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి క్లస్టర్ పరిధిలోని ఇన్చార్జీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులను సమీకరించి సమిష్టిగా కృషిచేసి వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రయివేట్ ట్రావెల్ ఢీకొట్టి 30 గొర్రెలు మృతి



**గిద్దలూరు పెన్ పవర్ మే 22**

బేస్తవారిపేట మండలం మోక్షగుండంలో వద్ద గురువారం అర్ధరాత్రి సమయంలో జాతీయ రహదారిని దాటుతున్న గొర్రెల గుంపుపైకి ఓ ప్రైవేట్ బస్సు దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ప్రమాదంతో రైతు దాదాపు రూ. 3 లక్షల మేర ఆర్థికంగా నష్టపోయినట్లు వాపోయాడు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

# జనగణన ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి -ఆర్డిఓ టి. అజయ్ కుమార్





**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 22**

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి టి అజయ్ కుమార్ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరు, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో టి అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా జనగణన ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్యుమరేటర్లకు కేటాయించిన గ్రామాల్లో సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి, వివరాలను ఖచ్చితంగా నమోదు చేసేలా సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా త్వరలో చేపడుతున్న ఓటరు జాబితా ప్రక్రియ సర్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. అనంతరం రెవిన్యూ రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె వి ప్రసాద్, ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మానందరెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సురేష్, ఎ ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి



**కందుకూరు పెన్ పవర్, మే 22:**

పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ వాటర్ ట్యాంకు వద్ద సుమారు 55 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి చనిపోయి పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి కందుకూరు టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజు కి తెలియపరచగా, ఎస్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించి శవమును కందుకూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ శవాగారమునకు తరలించారు. చనిపోయిన వ్యక్తి గుడ్లూరుకు చెందిన మాలే సుబ్బారెడ్డి గా గుర్తించినట్లు ఎస్సై శివ నాగరాజు తెలిపారు. అక్కడి చుట్టుపక్కల వారిని విచారించిన దాని మేరకు సదరు వ్యక్తి వడదెబ్బ తగలడం వలన చనిపోయి ఉండవచ్చునని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ పింఛనుదార్ల బాధలు వర్ణతీతం

## మూడు నెలలుగా అందని పింఛనులు బి వైద్యానికి నగదు అందక మృత్యువాతలు



**కాకినాడ పెన్ పవర్ మే 22**

జిల్లా గ్రంథాలయ సంస్థలో సేవలు చేసి పదవీ విరమణ పొందిన పెన్షనర్లకు గత మూడు నెలలుగా పెన్షన్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ పింఛను దారుల సంఘం ప్రచార కార్యదర్శి గట్టి వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కాకినాడలోని గ్రంథాలయ సంస్థ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలో ప్రస్తుతం 167 మంది పింఛను దారులు ఉన్నారని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల పింఛను ఇప్పటివరకు విడుదల కాలేదని చెప్పారు. నగదు తమ వద్ద లేక అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు విశ్రాంత ఉద్యోగులు సకాలంలో వైద్యం పొందలేక తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా కొందరు మృత్యువాత కూడా పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 100 గ్రంథాలయాలు మాత్రమే పనిచేస్తున్నాయని, సిబ్బంది కొరత కారణంగా కొన్ని గ్రంథాలయాలు మూతపడిన పరిస్థితి నెలకొన్నదన్నారు. ప్రస్తుతం గ్రంథాలయ సంస్థలో 57 మంది రెగ్యులర్ సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారని చెప్పారు. కొన్ని గ్రంథాలయాల్లో ఒక్క ఉద్యోగితోనే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారికి కూడా రెండు నెలలుగా జీతాలు అందడం లేదన్నారు. గత ఏడు నెలల కాలంలో ఇబ్బంది పడుతున్న ఉద్యోగులు, పింఛను దారుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ పెన్షన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యేక గ్రాంట్ విడుదల చేసి గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వెంకట్రావు కోరారు.

# నాలుగు రోజుల్లో హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలి

## -అధికారులకు కలెక్టర్ పి. రాజాబాబు స్పష్టమైన ఆదేశాలు





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మే 22:**

హౌస్ లిస్టింగ్ సెన్సస్ ను నాలుగు రోజుల్లోగా పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. దీనిపై శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత జనాభా లెక్కలతో పోల్చితే ప్రస్తుత పరిస్థితులను బట్టి ప్రతిపాదిత వృద్ధికి, వాస్తవ సర్వేకు ఉన్న వ్యత్యాసంపై ఆయన ఆరా తీశారు. సర్వేలో ఎక్కడా లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రారంభంతో పోల్చితే గత వారంలో మంచి పురోగతి కనిపించిందని, ఈ సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పారు. ఈ దిశగా క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు మున్సిపాలిటీలో సెన్సస్ విధుల్లో ఉన్న సిబ్బందితో ఈ సందర్భంగా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనికి ముందుగా స్పెషల్ సీఎస్ రావత్, సెన్సెస్ డైరెక్టర్ నివాస్ అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి సచివాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్, డీఆర్వో శ్రీధర్ రెడ్డి, ఒంగోలు కమిషనర్ వెంకట కృష్ణయ్య, డిప్యూటీ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ వివరాల నివేదికను ప్రతిరోజూ తనకు పంపించాలని కలెక్టర్లను స్పెషల్ సీ.ఎస్. ఆదేశించారు.

# సంపద తయారీ కేంద్రంను పరిశీలించిన డిపిఓ

**కందుకూరు పెన్ పవర్, మే 22**

మండలంలోని శ్రీరంగ రాజ పురం పాలూరు దొండపాడు గ్రామ పంచాయితీ నందు ఏర్పాటు చేసి ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాలను డివిజనల్ పంచాయతీ అధికారి కే కృష్ణ మోహన్ పరిశీలించారు. గ్రామంలో తడి చెత్త పొడి చెత్త సేకరణ ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్తను పొడి చెత్తను విడివిడిగా గ్రీన్ అంబాసిడర్లకు ప్రతిరోజు ఇచ్చి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పొడి చెత్తను స్వచ్ఛ రథం నాకు ఇచ్చి విలువ ఆధారంగా ఇంట్లోకి అవసరమైన వస్తువులను తీసుకోవాలని గ్రామంలోని బజార్లను చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సైడ్ కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి డి హనుమంతరావు, పాలూరు దొండపాడు పంచాయతీ అభివృద్ధి అధికారినీ వై యశోదర, మండల అభివృద్ధి అధికారి పి రత్నజ్యోతి, గ్రీను అంబాసిడర్లు స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ మెడబలిమి రమణయ్య ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# మందు బాబులకు జరిమానా.. జైలు శిక్ష

## - ట్రాఫిక్ సిఐ హజరతయ్య




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు మే 22**

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 09 మందిని శుక్రవారం కోర్టు లో హాజరు పరచగా 07 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ. 10,000/- చొప్పున రూ.70,000/- జరిమానా విధించారని, మరో ఇద్దరికీ 2 రోజులపాటు జైలు శిక్ష విధించినారని ఒంగోలు ట్రాఫిక్ సీఐ సి.హెచ్ హజరతయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ మోటార్ వెహికల్ నిబంధనలను పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సిఐ పేర్కొన్నారు.

# ఎండ తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి

- వడదెబ్బ నివారణకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
- ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 22:** ప్రస్తుతం పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడెం కొత్తవీధి మండల ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు సూచించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ విడుదల చేసిన సూచనల మేరకు మధ్యాహ్న సమయంలో అవసరం లేకుండా బయట తిరగరాదని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ లేదా తడి గుడ్డ ఉపయోగించాలని, శరీరాన్ని పూర్తిగా కప్పేలా పలుచటి పత్తి దుస్తులు ధరించాలని సూచించారు. తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, దాహం వేయకపోయినా నీరు తాగుతూ ఉండాలని తెలిపారు. ఇంట్లో గాలి ఆడేలా కిటికీలు తెరిచి ఉంచాలని, పిల్లలను లేదా వృద్ధులను వాహనాల్లో ఒంటరిగా వదిలేయరాదని హెచ్చరించారు.వడదెబ్బ లక్షణాలుగా తలనొప్పి, తల తిరగడం, తీవ్ర జ్వరం, నీరసం, వాంతులు, చర్మం ఎండిపోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే నీడ ప్రదేశానికి తరలించి చల్లని నీరు ఇవ్వాలని, అవసరమైతే సమీప ఆస్పత్రికి తరలించాలని సూచించారు.అలాగే మద్యం, శీతల పానీయాలు అధికంగా తీసుకోవడం, ఎండలో అధిక శారీరక శ్రమ చేయడం ప్రమాదకరమని ఎంపీడీవో తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

# వేరుశెనగ పంటలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన

- జీవ సంబంధ మందులతో తెగుళ్ల నివారణ సాధ్యం
- మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 22:**గూడెం కొత్తవీధి మండలంలోని మంగళపాలెం గ్రామంలో విలువ ఆధారిత క్లస్టర్స్ కార్యక్రమంలో భాగంగా వేరుశెనగ పంటకు విత్తన శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైకోడెర్మా విరిడే అనే జీవ సంబంధ పొడి మందుతో విత్తన శుద్ధి చేయించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు మాట్లాడుతూ, ట్రైకోడెర్మా విరిడే వాడకం ద్వారా విత్తనం ద్వారా సంక్రమించే కొన్ని రకాల తెగుళ్లను ప్రారంభ దశలోనే అరికట్టవచ్చని తెలిపారు. జీవ సంబంధ పద్ధతులను రైతులు అనుసరించడం ద్వారా పంట ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దిగుబడి కూడా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు మహేశ్వరి, గిరిజన వికాస్ ప్రతినిధి పోతురాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులుగా శ్రీరామమూర్తి



**టెక్కలి, పెన్ పవర్ మే 22 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులుగా నందిగాం మండలం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. గతంలో జర్నలిస్టుగా పనిచేసిన శ్రీ రామమూర్తి నందిగాం సర్పంచ్ గా రెండుసార్లు, ఎంపీటీసీ సభ్యులుగా పనిచేశారు. ప్రస్తుతం నందిగాం ఎంపీపీగా బాధితులు నిర్వహిస్తున్నారు. టెక్కలి నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్ అనుచరునిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ గుర్తింపు తెచ్చుకున్నారు.. జిల్లా ఎంపీపీల సంఘం ప్రధాన కార్యదర్శిగా కూడా శ్రీరామమూర్తి కొనసాగుతున్నారు..

రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ఉపాధ్యక్షులుగా నియమించేందుకు కృషిచేసిన వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ కి, మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ కి ,మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రీరామమూర్తి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.


# మట్టిలో మాణిక్యం.. మత్స్యకార విద్యార్థికి బైపల్లి సన్మానం



టెక్కలి, పెన్ పవర్ మే 22 : సంతబొమ్మాళి మండలం మేఘవారం పంచాయతీ మత్యకార గ్రామమైన చొక్కరవానిపేటకి చెందిన చొక్కర సాయి తేజ పదో తరగతిలో 581 /600 మార్కులు సాధించి మట్టిలో మాణిక్యంగా రాణించాడు. చదువులో విశేష ప్రతిభ చూపిస్తున్న సాయి తేజకు శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బైపల్లి పరమేశ్వరరావు శుక్రవారం తన స్వగ్రామం సురాడవానిపేటలో ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పరమేశ్వరరావు మాట్లాడుతూ ఒక మారుమూల మత్స్యకార గ్రామంలో ఒక మధ్య తరగతి కుటుంబంలో పుట్టి ఈ స్థాయిలో ప్రతిన కనబర్చిన విద్యార్ధి సాయితేజ నేటి విద్యార్థులకు ఎంతో స్పూర్తి అని కొనియాడారు. సామాన్యుడి తల రాత మార్చే శక్తి ఒక చదువుకు మాత్రమే ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో తన బంగారు భవిష్యత్తుకు వేసే బాటలో అన్ని విధాలుగా తోడు ఉంటామని పరమేశ్వరరావు హామి ఇచ్చారు.

తల్లి తండ్రులు చొక్కర ప్రసాద్, కమల దంపతులకు ఆయన అభినందించారు. కాగా పరిస్థితులను అధిగమించి క్రమశిక్షణ, చదువులో తల్లి తండ్రుల పాత్రని గొప్పతనాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువత బొడ్డు శంకర్, సూరడ రాజు, అల్ల కృష్ణ, చొక్కర మురళీ, సూరడ నిరంజన్, చొక్కార రాయుడు లతో పాటు ఇరు గ్రామాల యువత పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# భారతదేశం అభివృద్ధి చెందిన దేశం కానీ అభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయిన గిరిజన ప్రాంతం..?



నేటికీ తప్పని డోలి మోతలు.



**హుకుంపేట పెన్ పవర్ మే 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గంలో నేటికీ డోలి మోతలు తప్పడం లేదంటే వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇదే ముమ్మాటికి నిజం అంటున్నారు గిరిజన ప్రాంత ప్రజలు. అల్లూరి జిల్లా హుకుంపేట మండలం తిగలవలస పంచాయితీకి చెందిన పనసబంధ,కిన్నెర్లోవ పివిటిజి గిరిజన గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనీ గ్రామస్తులతో కలిసి ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటిడిఏ పీఓ ఆదిత్యవర్మ కు పిర్యాదు చేసినట్టు సంఘ నాయకులు టి క్రిష్ణరావు నాయకులు ఎస్ చంద్రుబాబు,కె,ఆసు గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ పనసబంధ, కిన్నెర్లోవ పివిటిజి గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేక ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గర్భిణీ స్త్రీలు,బాలింతలు,వివిధ రకాల రోగగ్రస్తులు వైద్య సేవలు పొందడానికి ఆసుపత్రికి వెళ్లడానికి అవస్తలు పడుతున్నారన్నారు. నిత్యావసర సరుకులు తీసుకోవడానికి,అటవీ ఉత్పత్తులు మార్కెట్లకు తరలించడానికి నానాయతన పడుతున్నారన్నారు. పనసబంధ, కిన్నెర్లోవ గ్రామలలో పీఎం జన్మన్ గృహాలు 65-70 మంజూరైతే నిర్మాణ సామగ్రి తరలించలేక గృహనిర్మాణాలు అర్థాంతరంగా ఆగిపోయిందని వారు తెలియజేశారు. కావున తక్షణమే రహదారి సౌకుమార్యం కల్పించి మెరుగైన అభివృద్ధికి కృషిచేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు

ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకులు ఆసు,చంద్రబాబు మేజిక్ బస్ ఎన్జీఓ ఈశ్వర్ మంగరాజు, బాబురావు నాగేశ్వరావు శ్రీను లింగన్న రాజమ్మా లక్కీ నయనతార గ్రామస్తులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనంతో చిన్నారిని గుద్ది ఆపై పరారీ.



**హుకుంపేట పెన్ పవర్ మే 22 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం

మఠం దూరువీదీ శుక్రవారం ఉదయం దాదాపు 11:30 గంటల సమయంలో పెద్దబయలు నుండి పాడేరు వైపు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఏపీ 40 ఏబి 6485 అనే వాహనం నడుపుతున్న వ్యక్తి అజాగ్రత్తగా అతివేగంగా వాహనాన్ని నడుపుతూ రోడ్డు పక్కన మఠం దూరువిధి కి చెందిన పాంగి ప్రవీణ్ అనే చిన్నారిని వాహనంతో గుద్ది దాదాపు 20 మీటర్లు వాహనంతో ఈడ్చుకెళ్లి సంఘటన హుకుంపేట మండలంలో మఠం రోడ్డుపై చోటుచేసుకుంది కాగా వాహనం నడుపుతున్నటువంటి వాహన చోదకుడు పరారీ అయ్యాడు. వెంటనే అక్కడే ఉన్న పాంగి గణేష్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా గాయపడిన బాలుని ఆటోలో పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సమాచారం అందుకున్న హుకుంపేట పోలీస్ సిబ్బంది పాడేరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయపడిన బాలుడు తల్లిదండ్రులతో మాట్లాడి కేసు నమోదు చేశారు ప్రస్తుతం వాహనం నడిపే వ్యక్తి పరారీలో ఉన్నట్లు గాయపడిన బాలుడికి మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించినట్లు వారు విలేకరులకు తెలిపారు వాహనం నెంబర్ ఆధారంగా వాహనం నడిపే పరాయిడైన వ్యక్తిని తొందరలోనే పట్టుకుంటామని సీఐ విజయ్ కుమార్ అన్నారు. సి ఏ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై కే దుర్గాప్రసాద్ మరియు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం ప్రమాదం ఏ విధంగా జరిగిందన్నది ప్రత్యక్ష సాక్షిని అడిగి తెలుసుకున్నారు వాహనం స్టేషన్కు తరలించి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దుర్గాప్రసాద్ తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ యాక్సిడెంట్లు జరగకుండా తగు జాగ్రత్తలు గూర్చి దూరువీధి గ్రామ ప్రజలకు తెలియజేశారు గ్రామం రోడ్డుకి ఆనుకొని ఉండటంవల్ల వేసవి కాలంలో పిల్లలు రోడ్లకు వెళ్లిపోకుండా తల్లితండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని. ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిఐ విజయ్ కుమార్ ఎస్సై దుర్గాప్రసాద్ స్టేషన్ రైటర్ సత్యనారాయణ కానిస్టేబుల్ బాలకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# గోపాలపట్నం రైతు బజార్‌లో ఆకస్మిక తనిఖీలు





రైతులు, డ్వాక్రాలతో సమావేశమైన ప్రాంతీయ ఉప సంచాలకులు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మే 22 :** స్థానిక విశాఖ పశ్చిమ, గోపాలపట్నం రైతు బజార్‌లో ఈరోజు మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు జి. శ్రీనివాస్ కిరణ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతు బజార్‌లో నెలకొన్న సమస్యలు, వినియోగదారులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన ప్రత్యక్షంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులను సమావేశపరిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, విక్రయాల నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. రైతు బజార్‌లో వినియోగదారులు మరియు వ్యాపారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతు బజార్‌లో ప్రధానంగా పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించిన ఆయన, పార్కింగ్ నిర్వహణను సక్రమంగా చేపట్టాలని గుత్తేదారునికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వాహనాలు అడ్డంకులు లేకుండా నిలిపే విధంగా పార్కింగ్‌ను పునర్వ్యవస్థీకరించాలని సూచించారు. వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే రైతుల స్టాల్స్ నిర్వహణ, ఆర్వో ప్లాంట్ పనితీరు, రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మరుగుదొడ్లు, వర్మీ కంపోస్ట్ యూనిట్‌లను పరిశీలించారు. సౌకర్యాల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు సూచించారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతు బజార్‌లో ప్రధాన ధరల పట్టిక వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా పెయింటింగ్ చేపట్టేందుకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ధరల వివరాలు పారదర్శకంగా ఉండడం వల్ల వినియోగదారులకు మేలు జరుగుతుందని తెలిపారు. చివరగా రైతు బజార్‌లో ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని రైతులు, డ్వాక్రా సభ్యులు, వినియోగదారులకు సూచించారు. రైతు బజార్‌ను ప్రజలకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యులు గణపతి శర్మకు సన్మానం



**టెక్కలి, పెన్ పవర్ మే 22 :** కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయ పురోహితులు, ట్రస్టుబోర్డు సభ్యులు సుసరావు గణపతిశర్మకు అరుదైన గుర్తింపు వచ్చిందని రాష్ట్ర కళింగకోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. సింహాచలం శ్రీవారాహలక్ష్మినరసింహాస్వామి ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన సుసరావు గణపతిశర్మకు శుక్రవారం కోటబొమ్మాళి లోని ఎన్టీఆర్ భవనంలో ఆయన దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అద్యక్షులు బోయిన రమేష్, ఏ.ఎం.సీ చైర్మన్ బగాది శేషు, దేశం మండలపార్టీ అధ్యక్షుడు బోయిన సత్యశ్రీనివాస్, దేశం నేతలు వెలమల కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, కోపరేటివ్ డైరెక్టర్ ఎస్. రాంకుమార్, కొత్తమ్మతల్లి పాలక మండలి చైర్మన్ కోరాడ గోవిందరావు తదితరులు గణపతిశర్మకు ఘనంగా సత్కరించారు.

# మండుతున్న ఎండలు.



వేడెక్కిన అల్లూరి సీతారామరాజు జిల్లా.

కొయ్యూరులో 42.4డిగ్రీ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు.

**చింతపల్లి పెన్ పవర్ 22.** అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఎండ తీవ్రత పెరిగి గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇటీవల వారం రోజుల క్రితం గాలి వాన కురవడంతో మన్యవాసులు కొంత ఉపశమనం పొందారు. గత ఐదు రోజుల నుండి ఎండ తీవ్రత విపరీతంగా పెరిగి ఉక్కపోతతో ప్రజలను అల్లాడిస్తూ జన జీవనాన్ని స్తంభింపజేసింది. దీంతో మండల వాసులు ఉదయం 10 గంటల సమయం లోపే అనుదిన కార్యక్రమాలను చూసుకుని ఇళ్ళకి పరిమితం అవుతున్నారు. ఎండ తీవ్రతతో పాటు విపరీతమైన ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. జిల్లాలో కొయ్యూరు మండలంలో 42.4డిగ్రీ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా, అరకు వేలి లో 40.2, అనంతగిరి 37.2, హుకుంపేట 36.0, ముంచంగి పుట్టు పుట్టు 35.5, పెదబయలు 34.0, చింతపల్లి 33.0 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ విభాగం అధిపతి ఏడిఆర్ ఆళ్ళ అప్పలస్వామి తెలిపారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్టి అత్యవసర పరిస్థితులు ఉంటే తప్పితే బయట ఎవరు తిరగవద్దని, బయటకు వెళ్లినప్పుడు గొడుగు లేద టోపీ మరియు తేలికైన కాటన్ వస్త్రాలు ధరించాలని తెలిపారు. మంచినీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల డిహైడ్రేషన్కు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవచ్చు అన్నారు. ఇటీవల కాలంలో అల్లూరి ఏజెన్సీలో ఉదయం వేళలో మంచు, ఎండ తీవ్రత, అకాల వర్షాలతో భిన్న వాతావరణం ఉన్నప్పటికీ గత వారం రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువ అయ్యింది. దీంతో ప్రజలు గృహాలకే పరిమితం అవుతున్నారు.

# ఎట్టకేలకు నెరవేరిన కోరిక 12 ఏళ్ల తర్వాత మోక్షం

**విశాఖపట్టణం, మే 22, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది.. ఎట్టకేలకు రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకుంది. విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కొత్త రైల్వే జోన్ 2026 జూన్ 1 నుంచి అధికారికంగా అమల్లోకి వస్తుందని కేంద్రం పేర్కొంది. విశాఖ జోన్ పరిధిలోకి విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, గుంతకల్లు డివిజన్లు వచ్చేశాయి. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో కొత్త రైల్వే డివిజన్ రాయగడ కేంద్రంగా ఏర్పాటైంది.. వాల్తేరు డివిజన్‌ను విభజించారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే కింద రాయగడ కేంద్రంగా ఏర్పాటయ్యే కొత్త డివిజన్ పనిచేస్తుందని తెలిపారు. గత నెల 28న విశాఖపట్నంలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ విశాఖ కొత్త రైల్వే జోన్ ఏర్పాటుపై ప్రకటన చేశారు. జూన్ 1 నుంచి నోటిఫై చేస్తామన్నారు.. చెప్పినట్లుగానే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.తాజాగా గెజిట్ విడుదల చేయడంతో.. ఇకపై దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లు మాత్రమే ఉంటాయి. అలాగే మొన్నటి వరకు ఖుర్దా రోడ్ డివిజన్‌లో ఉన్న ఇచ్ఛాపురం టు పలాస రైలు మార్గం విశాఖపట్టణం డివిజన్‌కు బదిలీ చేశారు. అలాగే రాయచూర్ – వాడి సెక్షన్‌ను గుంతకల్ డివిజన్ నుంచి సికింద్రాబాద్ డివిజన్‌కు మార్చారు. గుంటూరు డివిజన్‌లో ఉన్న పగిడిపల్లి – విష్ణుపురం మార్గం సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ చేశారు. సికింద్రాబాద్ డివిజన్‌లో ఉన్న కొండపల్లి – మోటుమర్రి మార్గాన్ని విజయవాడ డివిజన్‌కు మార్చారు. సింగపూర్ రోడ్ – విజయనగరం రాయగడ, విశాఖపట్టణం డివిజన్ల మధ్య కొత్త సరిహద్దుగా ఫిక్స్ అయ్యింది. రైల్వే బోర్డు సౌత్ కోస్ట్, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజన్ల మధ్య సరిహద్దుల వివరాలను గెజిట్‌లో పేర్కొంది. జూన్ 1, 2026 నుంచి కొత్త రైల్వే జోన్‌తో పాటుగా ఈ మార్పులు అమల్లోకి వస్తాయి.ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో విశాఖపట్నం కేంద్రంగా కొత్త రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటించింది. చివరికి 2019 ఫిబ్రవరిలో కొత్త జోన్ ఏర్పాటు చేయడంపై ప్రకటన చేశారు.. ఆ తర్వాత ఎలాంటి ప్రకటన రాలేదు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంతో సంప్రదింపులు జరిపింది. చివరికి 2025 జనవరిలో కేంద్రం డీపీఆర్‌కు ఆమోదం తెలపగా.. ఆ వెంటనే ప్రధాని మోదీ విశాఖపట్నం వచ్చిన మమయంలో రైల్వే జోన్ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కూటమి వైపు చూస్తున్న వైసీపీ నేతలు

**విజయవాడ, మే 22, పెన్ పవర్:** ఏపీలో రాజ్యసభ పదవుల సందడి మొదలైంది. నలుగురు పదవీ విరమణ చేయనున్నారు. ఆ నాలుగు పదవులు కూటమికి దక్కనున్నాయి. అయితే రాజ్యసభ పదవులకు ముగ్గురు వైసీపీ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. అందులో ఇద్దరు పరిస్థితి ఏంటనేది తెలియాల్సి ఉంది. వారిద్దరూ తెలుగుదేశం పార్టీలో చేరుతారన్న ప్రచారం నడుస్తోంది. అందులో ఒకరు బిజెపి లోకి వెళ్లిన ఆశ్చర్యపోనవసరం లేదన్న టాక్ నడుస్తోంది. ప్రధానంగా పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి చుట్టూ ఇప్పుడు కొత్త ప్రచారం మొదలైంది. ఇందులో సుభాష్ చంద్రబోస్ టిడిపి వైపు.. ఆళ్ల అయోధ్య రామిరెడ్డి బిజెపి వైపు వెళ్తారని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. వచ్చేనెల 21తో వారి రాజ్యసభ పదవీకాలం ముగియనుంది. వారి స్థానంలో కొత్త వారి ఎంపిక కోసం ఈరోజు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది.ఏపీ నుంచి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళనత్వాని, సానా సతీష్ పదవి విరమణ చేయనున్నారు. ఇందులో సతీష్ టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు. ఏడాది కిందట ఆయనకు రాజ్యసభ పదవి దక్కింది. ఆ సమయంలోనే మరోసారి రెన్యువల్ చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు పరిమళానత్వాన్ని బిజెపి కోటాలో అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవకాశమిచ్చింది. అయితే ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తో పాటు పిల్లి సుభాష్ చంద్రబోస్ రాజకీయ అడుగులు ఎటు వేస్తారా అనే చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఆ ఇద్దరు నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే వైసీపీకి గుడ్ బై చెబుతారని ప్రచారం సాగుతోంది.ఆది నుంచి ఆళ్ల ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వస్తోంది. పార్టీకి అండదండగా నిలుస్తూ వచ్చారు అయోధ్య రామిరెడ్డి. ఆయన స్వతహాగా పారిశ్రామికవేత్త కూడా. జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఆయన వెంట అడుగులు వేస్తారు. అందుకే జగన్ ఆయనకు సుదీర్ఘకాలం రాజ్యసభ పదవి కట్టబెట్టారు. ఆయన సోదరుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డికి మంగళగిరి టిక్కెట్ ఇచ్చారు రెండుసార్లు. రామకృష్ణారెడ్డి రెండుసార్లు కూడా విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో మాత్రం మొండి చేయి చూపారు. అప్పటినుంచి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పార్టీపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇప్పుడు రాజ్యసభ పదవీకాలం ముగియడంతో ఏదో ఒక నిర్ణయానికి వస్తారని పొలిటికల్ వర్గాల్లో టాక్ ఉంది.పిల్లి సుభాష్ చంద్రబోస్ ది అదే పరిస్థితి. ఆయన కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగుతూ మంత్రిగా కూడా వ్యవహరించారు. తర్వాత జగన్ వెంటే అడుగులు వేశారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. అందుకే జగన్ ఆయనకు రాజ్యసభ అవకాశము ఇచ్చారు. మొన్నటి ఎన్నికల్లో ఆయన కుమారుడికి టికెట్ అడిగితే జగన్ నిరాకరించారు. అప్పటినుంచి ఆయన అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడిచింది. ఇప్పుడు భవిష్యత్తులో కుమారుడికి వైసీపీ టికెట్ దక్కేలా లేదు. అందుకే ఆయన సీరియస్ గా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. టిడిపి వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మొత్తానికైతే ఇద్దరు రాజ్యసభ పదవులు వదులుకున్న తర్వాత వైసీపీకి గుడ్ బై చెబుతారన్న టాక్ నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

## రామ్మోహననాయుడుకు పదవీ గండం...

**శ్రీకాకుళం, మే 22, పెన్ పవర్:** కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న బలమైన చర్చ నడుస్తోంది. నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు సమీపిస్తోంది. ఈ తరుణంలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. కొత్త టీం రావడంతో పాటు కొందరి మంత్రుల ఉద్వాసన ఉండబోతుందన్న టాక్ కూడా ఉంది. కొందరి మంత్రి పదవులు చేర్పులు మార్పులు ఖాయమన్న చర్చ నడుస్తోంది. అందులో భాగంగా ఏపీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు ఉంటుందన్న టాక్ నడుస్తోంది. పౌర విమానయాన శాఖ నుంచి ఆయనకు వేరే శాఖకు బదిలీ చేస్తారని కూడా తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పరిధిలో ఇటీవల జరిగిన పరిణామాలతో రామ్మోహన్ నాయుడు మార్పు అనివార్యం అని సమాచారం. అయితే రామ్మోహన్ నాయుడుకు ఏ శాఖ ఇస్తారు అనేది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది.శ్రీకాకుళం ఎంపీగా మూడోసారి విజయం సాధించిన కింజరాపు రామ్మోహన్ నాయుడును కేంద్ర క్యాబినెట్ లోకి తీసుకున్నారు. ఎన్డీఏలో తెలుగుదేశం కీలక భాగస్వామి కావడంతో రామ్మోహన్ నాయుడుకు కీలకమైన పౌర విమానయాన శాఖ దక్కింది. అయితే పౌర విమానయాన శాఖ అనేది ఇప్పటికే ప్రైవేటీకరణ ఎక్కువగా జరిగింది. దీంతో ఆ శాఖ పరిధిలో చేసే అవకాశం ఏదీ లేదు. 2014లో కూడా ఎన్డీఏలో కీలక భాగస్వామ్యం పార్టీగా టిడిపి ఉండేది. ఆ సమయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా అశోక్ గజపతిరాజు వ్యవహరించేవారు. 2018లో టిడిపి ఎన్ డి ఏ కు గుడ్ బై చెప్పిన తర్వాత ఆ పదవిని వదులుకున్నారు అశోక్ గజపతిరాజు. దానిని కొనసాగింపుగా రామ్మోహన్ నాయుడుకు ఆ పదవి దక్కింది. అయితే పౌర విమానయాన శాఖలో నిత్యం ఏదో ఒక వివాదం జరుగుతూనే ఉంది. దీంతో అది రామ్మోహన్ నాయుడుకు మైనస్ గా మారింది. అందుకే ఆయన శాఖ మార్పు ఉంటుందన్న టాక్ మొదలైంది.రామ్మోహన్ నాయుడుకు కొత్తగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా అవకాశం దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. ఎందుకంటే ఆ పదవిని ఆయన తండ్రి కింజరాపు ఎర్రం నాయుడు నిర్వర్తించారు. 1996 సమయంలో జాతీయస్థాయిలో కూటమి ప్రభుత్వాలు నడుస్తుండేవి. ఆ సమయంలో టిడిపి కీలకంగా ఉండేది. అందుకే ఎర్రం నాయుడుకు గ్రామీణాభివృద్ధి శాఖతోపాటు పంచాయతీరాజ్ శాఖ దక్కింది. ఒక విధంగా ఉమ్మడి రాష్ట్రంలో ఎర్రం నాయుడు ప్రాబల్యం ఆశాఖ ద్వారానే పెరిగింది. ఇప్పుడు మరోసారి రామ్మోహన్ నాయుడుకు అదే శాఖ కేటాయిస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## అటాక్ మోడ్ లోకి వైసీపీ...

**విజయవాడ, మే 22, పెన్ పవర్:** ఏపీ పొలిటికల్ గేమే సెపరేట్. ఏ చిన్న అంశాన్ని అయినా రాజకీయ అస్త్రంగా వాడుకునేందుకు అటు కూటమి..ఇటు వైసీపీ ఏ మాత్రం వెనక్కి తగ్గట్లేదు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి అడపాదడపా పార్టీ యాక్టివిటీ, నేతల ప్రెస్‌మీట్లు తప్ప..వైసీపీ దూకుడుగా సర్కార్ మీద అటాక్ చేసింది లేదు. అయినా మీటింగ్ ఏదైనా, సమావేశం మరేదైనా ఫ్యాన్ పార్టీని టార్గెట్ చేస్తూనే ఉన్నారు టీడీపీ నేతలు. మొన్నటివరకు మావిగన్ రచ్చ..అంతకముందు నకిలీ మద్యం అరెస్టులు, దాడులతో వైసీపీని కార్నర్ చేశారు. ఆ తర్వాత వైఎస్ మరణం అంటూ జగన్‌ను టార్గెట్ చేసి బొత్సను ఇరకాటంలో పెట్టేలా పొలిటికల్ గేమ్‌కు తెరదీశారు. లేటెస్ట్‌గా వైసీపీని గొడ్డలి పార్టీ అంటూ పిలవడం స్టార్ట్ చేశారు.సీఎం చంద్రబాబు, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి లోకేశ్ సహా టీడీపీ నేతలంతా వైసీపీని గొడ్డలి పార్టీ అంటూ ప్రస్తావిస్తున్నారు. ఈ ప్రచారం కాస్త గ్రామ స్థాయి వరకు చేరి.. కింది స్థాయి టీడీపీ నేతలు కూడా ఫ్యాన్ పార్టీని గొడ్డలి పార్టీగా పిలుచుకునే పరిస్థితి ఏర్పడిందంటున్నారు. టీడీపీ చేస్తున్న పొలిటికల్ టీజింగ్‌కు..వైసీపీ నుంచి సరైన కౌంటర్లు పడటం లేదన్న టాక్ ఉంది. మాజీమంత్రులు పేర్నినాని, కాకాణి గోవర్ధన్‌రెడ్డి లాంటి వారు రియాక్ట్ అయినా..వారి వాదన బలంగా ప్రజల్లోకి వెళ్లలేదన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. చంద్రబాబు నుంచి సాధారణ కార్యకర్త వరకూ గొడ్డలి పార్టీ అంటూ వైసీపీకి నామకరణం చేసి మరీ పేరుని ఫిక్స్ చేయడంతో ఫ్యాన్ పార్టీకి బానే డ్యామేజ్ అవుతుందన్న గుసగుసలు మొదలయ్యాయి.ఏడేళ్ల క్రితం 2019 ఎన్నికల ముందు జరిగిన వివేకానందరెడ్డి హత్యను ఉదహరిస్తూ..గొడ్డలితో వేటు వేసి చంపేశారని..తన మీద తోసేసే ప్రయత్నం చేశారని పదేపదే బహిరంగ సభలలో చంద్రబాబు చెబుతూ వస్తున్నారు. వైసీపీ వారే ఆ హత్య చేసి తనని లాగాలని చూశారని విమర్శిస్తూ గొడ్డలి పార్టీ అని పేరు పెట్టారు. ఇక మంత్రులు, నాయకులు అంతా కూడా గొడ్డలి పార్టీ అంటూ వైసీపీపై బిగ్ సౌండ్ చేస్తున్నారు. ఈ విమర్శలకు స్ట్రాంగ్ ఆన్సర్ చెప్పలేక వైసీపీ తన మీద పడిన ఆ పేరుని తుడుచుకోలేక సతమతం అవుతోందన్నది ఓపెన్ సీక్రెట్. ఒక విధంగా చూస్తే వైసీపీ డిఫెన్స్‌లో పడిందన్న టాక్ వినిపిస్తోంది. అధికార టీడీపీ చేసే విమర్శలకు వివరణ ఇస్తున్నా..అగ్రెసివ్ మోడ్‌లో అటాక్ చేయలేకపోతోంది. దాంతో గొడ్డలి పార్టీ అంటూ టీడీపీ చేస్తున్న ప్రచారం జనంలో నలుగుతోంది. అది కాస్త ఎంతదాకా వెళ్తోంది అన్నదే వైసీపీలో చర్చగా ఉంది. అయితే నేరుగా జగనే..కౌంటర్ ప్లాన్ చేశారని..అందుకే మీడియా ముందుకొచ్చి మరీ గొడ్డలి పార్టీ అంటూ టీడీపీ పెట్టిన పేరుకు రివర్స్ అటాక్ చేశారని అంటున్నారుఎవరిది గొడ్డలి పార్టీ అంటూ టీడీపీపై రివర్స్ అటాక్ చేశారు జగన్. ఎవరిది గన్ కల్చర్..ఎవరివి హత్యా రాజకీయాలు అంటూ ప్రశ్నించారు. తమ కుటుంబంలో ముగ్గురు బలైపోయారు..తాము బాధితులం..బలైపోయింది కూడా తామేనని చెప్పుకొచ్చారు. తన తాత రాజారెడ్డిని చంపింది టీడీపీ వాళ్లు కాదా.? అప్పుడు చంద్రబాబు సీఎంగా లేరా అంటూ క్వశ్చన్ చేశారు. వైఎస్ఆర్‌ను పులివెందులకే పరిమితం చేయాలనే రాజకీయ కోణంతో తన తాతను హత్య చేశారని ఆరోపించారుద.

# ఆళ్లగడ్డలో వేడెక్కుతున్న రాజకీయాలు

**కర్నూలు, మే 22, పెన్ పవర్:**
నంద్యాల రాజకీయ గడ్డపై మరో భూమా వారసురాలి గర్జన వినిపించబోతోంది. దివంగత భూమా నాగిరెడ్డి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, ఇప్పటికే ప్రజాక్షేత్రంలో చురుగ్గా ఉంటున్న భూమా మౌనిక రెడ్డి నేరుగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు టాలీవుడ్ హీరో, ఆమె భర్త మంచు మనోజ్ స్పష్టం చేశారు. భూమా కుటుంబం నుంచి మరో కీలక నాయకురాలు అసెంబ్లీ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. మంచు మనోజ్ భార్య భూమా మౌనిక రెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెలువడిన అధికారిక ప్రకటన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఈ దంపతులు కలిసి ప్రారంభించిన ఐక్య ధైర్య సేన సమితి కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితమని చెబుతూనే, మౌనిక రాజకీయ అరంగేట్రంపై మనోజ్ క్లారిటీ ఇచ్చారు. దీంతో భూమా నాగిరెడ్డి ఆశయ సాధన కోసం మౌనిక ప్రత్యక్ష రాజకీయాల్లో తనదైన ముద్ర వేయబోతున్నట్లు స్పష్టమవుతోంది. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిల ద్వితీయ కుమార్తె మౌనికకు రాజకీయాలు కొత్తేమీ కాదు. భూమా నాగిరెడ్డి మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో తన సోదరి భూమా అఖిలప్రియ విజయం కోసం గర్భిణీగా ఉండి కూడా ఆమె చేసిన పాదయాత్ర, ప్రసంగాలు అప్పట్లో అందరినీ ఆకట్టుకున్నాయి. మౌనికలో ఉన్న వాగ్ధాటి, ప్రజలతో మమేకమయ్యే నైజం భూమా అనుచరుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. కేవలం ఒక సెలబ్రిటీ భార్యగానే కాకుండా, కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు అండగా నిలిచే ధైర్యవంతురాలిగా ఆమెకు పాత నంద్యాల జిల్లాలో మంచి గుర్తింపు ఉంది.ప్రస్తుతం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో భూమా అఖిలప్రియ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే మౌనిక రెడ్డి మాత్రం కేవలం తన సోదరి వెనుక ఉండిపోయే పాత్రకు భిన్నంగా, సొంతంగా తన రాజకీయ భవితవ్యాన్ని నిర్మించుకోవాలని భావిస్తున్నారు. తన తండ్రికి కంచుకోట లాంటి నంద్యాల నియోజకవర్గం లేదా సమీప ప్రాంతాల్లో ఆమె పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకోవడానికి ఐక్య ధైర్య సేన ద్వారా ఆమె చేస్తున్న పర్యటనలు ఎన్నికల ముందు బలమైన పునాదిగా మారుతున్నాయి. మౌనిక పోటీ చేయడం ఖాయమని మనోజ్ ప్రకటించినప్పటికీ, ఏ పార్టీ నుంచి బరిలోకి దిగుతారనే విషయాన్ని మాత్రం సస్పెన్స్‌గా ఉంచారు. కుటుంబ గౌరవాన్ని కాపాడుతూ, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చే ఏ పక్షం వైపు అయినా మొగ్గు చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. భూమా మౌనిక రెడ్డి రాకతో నంద్యాల, ఆళ్లగడ్డ పాలిటిక్స్ మరింత ఆసక్తికరంగా మారబోతున్నాయి. సోదరి అఖిలప్రియతో కలిసి పని చేస్తారా లేక స్వతంత్రంగా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటారా అన్నది వేచి చూడాలి.

**అక్క, చెల్లెలు..**

భూమా మౌనిక రెడ్డి రాజకీయ అరంగేట్రం ఖాయమని కన్ఫామ్ అయింది. సినీ నటుడు, మౌనిక భర్త మంచు మనోజ్ తన భార్య పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చారు. భూమా మౌనికకు రాజకీయాలు కొత్త కాదన్న మనోజ్..భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి వారసురాలిగా ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నట్లు ప్రకటించారు. దీంతో రాయలసీమతో పాటు కర్నూలు, ఆళ్లగడ్డ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి దంపతులు తమ మార్క్ పాలిటిక్స్‌తో ప్రత్యేక గుర్తింపు, పేరు సంపాదించుకోవడమే కాదు..కీలక పాత్ర పోషించారు.నాగిరెడ్డి, శోభ మరణానంతరం..వారి కుటుంబంలో ఇద్దరు బిడ్డలు, కుమారుడు రాజకీయ అవకాశాల కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీగా ఉన్నారు. భూమా నాగిరెడ్డి దంపతుల రాజకీయ వారసురాలిగా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన అఖిలప్రియ ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గత టీడీపీ ప్రభుత్వంలో మంత్రి కూడా అయ్యారు. ప్రస్తుతం ఆమె టీడీపీ తరఫున ఆళ్లగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు.భూమా నాగిరెడ్డి దంపతుల రెండో కుమార్తె, మంచు మనోజ్ సతీమణి మౌనిక కూడా ఇప్పుడు రాజకీయాలపై ఆసక్తిగా చూపిస్తున్నారు. మంచు మనోజ్ ఈ విషయాన్ని కన్ఫామ్ చేయడంతో పాటు..మౌనికది రాజకీయ కుటుంబమే అని స్పష్టం చేయడంతో భూమా మౌనికారెడ్డి పొలిటికల్ అరంగేట్రంపై రకరకాల ఊహాగానాలు స్టార్ట్ అయ్యాయి. భూమా కుటుంబంలో ఇద్దరు ఆడబిడ్డలు, ఒక సోదరుడు రాజకీయ వారసత్వం కోసం పోటీ పడే పరిస్థితి ఏర్పడిందన్న చర్చ స్టార్ట్ అయింది. అఖిలప్రియకు గతంలో మౌనిక రాజకీయంగా అండగా నిలిచి ఆమె విజయానికి సహకరించారు. వారి సోదరుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి కూడా అఖిలప్రియ వెంట నడుస్తున్నారుమౌనికా రెడ్డి రాజకీయాల్లోకి వస్తే ఆమె దారెటు అన్నది బిగ్ క్వశ్చన్‌గా మారింది. ఆమె ఎక్కడి నుంచి పోటీ చేస్తారు, ఏ పార్టీ నుంచి చేస్తారు, ఎంపీగానా లేక ఎమ్మెల్యేగానా ఇవన్నీ చర్చకు దారి తీస్తున్నాయి. మంచు మనోజ్, భూమా మౌనిక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. మంచు మనోజ్ తన పుట్టినరోజు సందర్భంగా తన సతీమణి రాజకీయ రంగ ప్రవేశంపై కీలక వ్యాఖ్యలే చేశారు. కానీ తన సతీమణి మౌనిక ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్న దానిపై స్పష్టత ఇవ్వలేదు. అయితే ఈ కుటుంబం టీడీపీకి సన్నిహితంగా ఉంటోంది. తరచుగా మంత్రి నారా లోకేశ్‌తో మనోజ్ భేటీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీతోనే వీరి రాజకీయాలు కొనసాగుతాయా? లేక వైసీపీ, జనసేన, బీజేపీలో ఏదో ఒక పార్టీ వైపు చూస్తారా.? అనేది స్పష్టత రావాల్సి ఉంది.ఇక భూమా కుటుంబానికి టీడీపీ, వైసీపీతో మంచి సంబంధాలే ఉన్నాయి. భూమా దంపతులు ఈ రెండు పార్టీల నుంచి ప్రజా ప్రతినిధులు అయ్యారు. దాంతో టీడీపీలో అఖిలప్రియ రాజకీయంగా స్థిరపడినందున మౌనికా రెడ్డి వేరే ప్రత్యామ్నాయలు చూసుకుంటారా అన్న చర్చ సాగుతోంది. గతంలో చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యంలో పార్టీలో భూమా దంపతులు పనిచేయడంతో..మౌనిక జనసేన వైపు వెళ్లొచ్చన్న టాక్ కూడా వినిపిస్తోంది. మరోవైపు మంచు మనోజ్ తండ్రి మోహన్‌బాబు, సోదరుడు విష్ణు వైసీపీతో సంబంధాలు మెయింటెన్ చేస్తున్నారు. మంచు విష్ణుకు అతని భార్య తరఫున..వైసీపీ అధినేత జగన్ బంధువు అవుతారు. దీంతో మనోజ్ అటువైపు వెళ్లకపోవచ్చన్న టాక్ నడుస్తోందిప్రస్తుతానికి అయితే భూమా మౌనికా రెడ్డి పొలిటికల్ ఎంట్రీ కన్ఫామ్ కావడంతో..కర్నూలు జిల్లా రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్ స్టార్ట్ అయింది. అక్కా, చెల్లెలు ఇద్దరూ కోఆర్డినేట్ చేసుకుని రాజకీయంగా ముందుకు సాగుతారా? లేక రాజకీయ వారసత్వం కోసం చెరో పార్టీ నుంచి ఎదురెదురుగా పోటీ పడుతారా? అనేది చూడాలి.

# విశాఖకు నగరానికి మహర్దశ

**విశాఖపట్టణం, మే 22, పెన్ పవర్:**
విశాఖ నగరాన్ని రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కిలోమీటర్ల మేర సెమీ రింగురోడ్డు నిర్మించనున్నారు. భోగాపురం విమానాశ్రయానికి ఏడు కనెక్టింగ్ రోడ్లు, బీచ్ కారిడార్‌తో పాటు రూ.14 వేల కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఉత్తరాంధ్రను ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుస్తూ ఆర్థిక కారిడార్‌ను బలోపేతం చేయడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖపట్నం నగరాన్ని రాబోయే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలను అమలు చేస్తోంది. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ సమీక్షలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు 6,836 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న వీఎంఆర్డీఏ పరిధిని మరింత పటిష్టం చేస్తూ.. నగరం నలుమూలలా విస్తరించేలా చర్యలు చేపట్టారు.విశాఖ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించడానికి రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కిలోమీటర్ల పొడవైన సెమీ రింగురోడ్డును ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ఈ నెలాఖరు నాటికి సిద్ధం కానుంది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే.. నగరం మధ్యలోకి భారీ వాహనాలు రాకుండా నేరుగా హైవేలకు అనుసంధానం అయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా నగర శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి.నిర్మాణంలో ఉన్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రాధాన్యతనిస్తూ.. దానికి ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు రోడ్ల నిర్మాణం పూర్తి కాగా.. మిగిలినవి తుది దశలో ఉన్నాయి. విశాఖ నగరం నుంచి భోగాపురం వరకు పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా




ప్రత్యేక బీచ్ కారిడార్‌ను కూడా ప్రతిపాదించారు. ఇది పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించడమే కాకుండా సముద్ర తీర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు దోహదపడుతుంది. నగరవాసుల ప్రాథమిక అవసరాలను తీర్చేందుకు రూ.14 వేల కోట్లతో భారీ తాగునీటి ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే విశాఖలోని 95 శాతం ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. అలాగే మాస్టర్ ప్లాన్ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన 90 శాతం వినతులను అధికారులు పరిష్కరించారు. ఉత్తరాంధ్రను ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మార్చడమే లక్ష్యంగా.. విశాఖ ఎకనామిక్ కారిడార్‌ను బలోపేతం చేస్తూ ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ రంగాలకు పెద్దపీట వేస్తున్నారు. ఈ సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు విశాఖను గ్లోబల్ సిటీగా మార్చడంలో కీలక పాత్ర పోషించనున్నాయని అధికారులు వెల్లడించారు.

## ఐపీఎల్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని రికార్డులు సృష్టించిన సన్ రైజర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు సంచలన రికార్డులను సృష్టించింది. ఉప్పల్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు పరుగుల విధ్వంసం సృష్టించి రికార్డుల మోత మోగించారు. ఈ మ్యాచ్‌తో ఒకే ఐపీఎల్ సీజన్‌లో ఒకే జట్టుకు చెందిన ముగ్గురు బ్యాటర్లు 500కు పైగా పరుగులు సాధించిన అరుదైన ఫీట్‌ను సన్‌రైజర్స్ అందుకుంది. ఎస్‌ఆర్‌హెచ్ స్టార్ ప్లేయర్లు అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్ ఈ మైలు రాయిని దాటి రికార్డు పుస్తకాల్లోకెక్కారు. అంతకుముందు 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున శుబ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, జోస్ బట్లర్ తొలిసారిగా ఈ ఘనత సాధించగా, ఇప్పుడు ఆ అరుదైన క్లబ్‌లోకి సన్‌రైజర్స్ త్రయం అడుగుపెట్టింది.

మరోవైపు టీ20 క్రికెట్ చరిత్రలోనే ఐపీఎల్‌లో అత్యధికంగా ఆరు సార్లు 250కు పైగా (250o) స్కోర్లు నమోదు చేసిన ఏకైక జట్టుగా సన్‌రైజర్స్ హైదరాబాద్ సరికొత్త చరిత్ర సృష్టించింది. దీంతో పాటు సన్‌రైజర్స్ మిడిలార్డర్ హెన్రిచ్ క్లాసెన్ ఆల్-టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. ఒకే ఐపీఎల్ సీజన్‌లో కేవలం నాల్గవ స్థానంలో (చీశీ. 4) బ్యాటింగ్‌కు వచ్చి అత్యధికంగా 606 పరుగులు

చేసిన ప్లేయర్‌గా క్లాసెన్ సరికొత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఆరెంజ్ ఆర్మీ సమిష్టిగా కదిలి చేసిన ఈ పరుగుల వేటతో ఐపీఎల్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని అద్భుతమైన రికార్డులు హైదరాబాద్ ఖాతాలో చేరాయి.

## ఓటమి బాధలో ఉండగా మళ్లీ ఇదో దెబ్బ: చెన్నై కెప్టెన్, ప్లేయర్లకు BCCI భారీ జరిమానా

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 19లో చెన్నై సూపర్ కింగ్స్? పోరాటం ముగిసింది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఘోర ఓటమి చవిచూసి ఇంటిబాట పట్టింది. దీంతో లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించిన బాధలో ఉన్న సీఎస్కే కెప్టెన్, ప్లేయర్లకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మరో బిగ్ షాక్ ఇచ్చింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన లీగ్ మ్యాచులో స్లో ఓవర్ రేటింగ్ (నిర్ణీత సమయానికి ఓవర్లు పూర్తి చేయకపోవడం) కారణంగా చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు రూ.24 లక్షలు, ఆ జట్టు ప్లేయర్లకు మ్యాచ్ ఫీజులో 25 శాతం లేదా రూ. 6 లక్షల జరిమానా విధించారు. ఈ సీజన్‌లో ఓవర్-రేట్ నిబంధనలను సీఎస్కే ఉల్లంఘించడం ఇది రెండోసారి. ఐపీఎల్ నియామవళి ప్రకారం.. మొదటి తప్పుకు జట్టు సభ్యులకు ఎలాంటి జరిమానా ఉండదు. ఓన్లీ టీమ్ కెప్టెన్‌కు మాత్రమే రూ.12 లక్షల ఫైన్ విధిస్తారు. కానీ ఒకే సీజన్?లో రెండోసారి స్లో ఓవర్ రేటింగ్‌కు పాల్పడితే కెప్టెన్‌తో పాటు జట్టులో మిగిలిన 10 మంది ఆటగాళ్లకు జరిమానా విధిస్తారు. ఈ సీజన్?లో చెన్నై రెండోసారి స్లో ఓవర్ రేటింగ్‌కు పాల్పడటంతో కెప్టెన్?తో పాటు జట్టులోని ఆటగాళ్లకు జరిమానా పడింది. ఇప్పటికే లీగ్ దశలోనే టోర్నీ నుంచి



నిష్క్రమించిన బాధలో ఉన్న చెన్నై కెప్టెన్, ఆటగాళ్లకు జరిమాన పడటంతో మరింత బాధకరం. ఈ సీజన్‌లో 14 లీగ్ మ్యాచులు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ 6 విజయాలు సాధించి.. 8 మ్యాచుల్లో ఓటమి పాలైంది. 12 పాయింట్లతో 7వ స్థానంలో నిలిచి లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్ లో ఆ జట్టు స్టార్ ప్లేయర్ ఎమ్మెస్ ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు.కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కూడా అంచనాల మేర రాణించడంలో విఫలమయ్యాడు. ఈ ప్రభావం జట్టు విజయావకాశాలపై తీవ్రంగా పడింది. వేలంలో భారీ ధరకు కొనుగోలు చేసిన యంగ్ ప్లేయర్స్ కార్తీక్ శర్మ, ప్రశాంత్ వీర్ ధరకు తగ్గ న్యాయం చేయలేకపోయారు. ఇన్?ఫామ్ బ్యాటర్ ఆయుష్ మాత్రే గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే వైదొలగడం కూడా చెన్నైను దెబ్బకొట్టింది.

## కేకేఆర్‌కు బిగ్ షాక్.. డూ ఆర్ డై మ్యాచ్ వేళ స్టార్ ప్లేయర్ ఔట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 19 ప్లే ఆఫ్స్ వేళ కేకేఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. నాకౌట్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌కు ముందు ఆ జట్టు స్టార్ ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీ గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగాడు. ఈ విషయాన్ని కేకేఆర్ మేనేజ్మెంట్ అధికారికంగా ధృవీకరించింది. లీగ్ దశలో భాగంగా ముంబైతో జరిగిన మ్యాచ్‌లో రఘువంశీ తీవ్రంగా గాయపడ్డాడు. గాయం నుంచి కోలుకునేందుకు దాదాపు మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఢిల్లీతో కేకేఆర్ తలపడనున్న చివరి లీగ్ మ్యాచ్‌కు రఘువంశీ దూరమయ్యాడు. ఈ సీజన్‌లో కేకేఆర్ విజయాల్లో కీ రోల్ ప్లే చేసిన రఘువంశీ డూ ఆర్ డై మ్యాచ్ వేళ దూరం కావడం కోల్‌కతాకు భారీ ఎదురు దెబ్బే.

**కేకేఆర్ ప్లే ఆఫ్స్ సినారియో**

కేకేఆర్ ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 13 లీగ్ మ్యాచులు ఆడింది. ఇందులో ఆరు విజయాలు, ఆరు ఓటములు చవిచూసింది. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. మొత్తం 13 పాయింట్లతో ప్రస్తుతం పాయింట్స్ టేబుల్‌లో ఆరో స్థానంలో ఉంది. కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఢిల్లీతో జరగనున్న చివరి లీగ్ మ్యాచ్‌లో తప్పక విజయం సాధించాలి. ఢిల్లీపై గెలిచినప్పటికీ.. పంజాబ్, రాజస్థాన్ తమ తమ చివరి మ్యాచుల్లో ఓడిపోవాలి. ఒకవేళ రాజస్థాన్ తమ చివరి మ్యాచులో గెలిస్తే కేకేఆర్ నేరుగా ఇంటి దారి పట్టాల్సిందే. ఒకవేళ రాజస్థాన్ తమ లాస్ట్ మ్యాచులో ఓటమి పాలై.. కేకేఆర్, పంజాబ్ తమ చివరి మ్యాచుల్లో గెలిస్తే అప్పుడు నెట్ రన్ రేట్ కీలకం కానుంది.




## మాల్దీవుల ఒడ్డున ఈషా రెబ్బా సమ్మర్ ట్రీట్!

తెలుగు బ్యూటీ ఈషా రెబ్బా అంటే టాలీవుడ్‌లో ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. హోమ్లీ లుక్స్‌తోనే కాకుండా గ్లామరస్ రోల్స్‌తోనూ మెప్పించగల నటి ఈమె. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని ఫోటోలు కుర్రకారు గుండెల్లో మంటలు రేపుతున్నాయి. మాల్దీవుల వెకేషన్‌లో దిగిన ఈ హాట్ అండ్ స్టైలిష్ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఈషా ఇచ్చిన సమ్మర్ ట్రీట్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

**మాల్దీవుల అందాల్లో తెలుగు పిల్ల:**

ఈషా రెబ్బా తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని మాల్దీవులకు వెళ్ళింది. అక్కడ దాలు అటోల్‌లోని ప్రైవేట్ ఐలాండ్ 'గాదిపురి'లో ఉన్న లగ్జరీ రిసార్ట్ లో ఆమె బస చేసింది. అక్కడి అందమైన లొకేషన్లలో దిగిన ఫోటోలను తాజాగా సోషల్ మీడియాలో పంచుకుంది. "టేక్ మీ బ్యాక్" (నన్ను మళ్ళీ అక్కడికే తీసుకెళ్ళండి) అంటూ క్రేజీ క్యాప్షన్ కూడా పెట్టింది.

**కళ్ళు చెదిరే బికినీ లుక్:**

ఈ ఫోటో షూట్‌లో ఈషా రెబ్బా లుక్ చాలా హాట్‌గా ఉంది. ఆమె వైబ్రెంట్ టర్కోయిస్ కలర్ టూ-పీస్ బికినీలో మెరిసిపోయింది. క్లాసిక్ స్కూప్ నెక్ డిజైన్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్ ఆమె పర్ఫెక్ట్ బాడీ షేప్‌ను ఎలివేట్ చేసింది. స్విమ్మింగ్ పూల్ పక్కన, సముద్రపు ఒడ్డున ఉన్న వుడెన్ బోర్డ్‌వాక్‌పై ఈషా ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**స్టైలిష్ కాంబినేషన్:**

బికినీపై ఈషా వేసుకున్న లేయర్ ఆమె స్టైల్‌ను మరింత పెంచింది. ఇక లైట్ వెయిట్ వైట్ లినన్ లాంగ్ స్లీవ్ షర్టును ఓపెన్‌గా వేసుకుని, బీచ్ కవర్-అప్‌లా దాన్ని స్టైల్ చేసింది. ఇక దీనికి తోడు కళ్ళకు పెట్టుకున్న డార్క్ గ్లాసెస్, కాళ్ళకు వేసుకున్న క్యాజువల్ బ్లాక్ స్లైడ్ శాండల్స్ ఆమె లుక్‌కు పర్ఫెక్ట్ మోడ్రన్ టచ్ ఇచ్చాయి.

**అంచెలంచెలుగా ఎదిగిన ఈషా:**

'అంతకు ముందు... ఆ తరువాత...' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈషా, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత అమీతుమీ, అ, బ్రాండ్ బాబు, రాగల 24 గంటల్లో వంటి సినిమాలతో వైవిధ్యమైన నటిగా నిరూపించుకుంది. ఇక నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ సిరీస్ 'పిట్ట కథలు'లోనూ నటించి మెప్పించింది. ఈ ఏడాది తరుణ్ భాస్కర్‌తో కలిసి 'ఓం శాంతి ఓం' మూవీలో నటించి హిట్ అందుకుని మరోసారి వార్తల్లో నిలిచింది.

తెలుగు అమ్మాయిలు గ్లామర్ పరంగా ఎవరికీ తీసిపోరని ఈషా రెబ్బా మరోసారి ప్రూవ్ చేసింది. మాల్దీవుల సముద్రపు గాలుల్లో ఆమె చేసిన ఈ సమ్మర్ ఫోటో షూట్ కుర్రాళ్లకు అస్సలు నిద్రపట్టకుండా చేస్తోంది.ఇక ఎప్పుడూ వైవిధ్యమైన పాత్రలతో మెప్పించే ఈ బ్యూటీ, రాబోయే రోజుల్లో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో టాలీవుడ్‌లో దూసుకుపోవాలని ఆశిద్దాం.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com